www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 318 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday,March,1, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు

# ప్రభుత్వం అండ..

- వారి కుటుంబాలకు ఆర్థిక సాయం - 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్
- పేలుడు ఘటన తరవాత యజమాని పరార్ - సచివాలయంలో బాధిత కుటుంబాలకు నేరుగా చెక్కులు

**హైదరాబాద్,ఫిబ్రవరి28:** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహా రం పంపిణీ చేశారు. 44మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరి హారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44మంది హైదరా బాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడం తో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారి గా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదం లో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీ డియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించా నుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరిం చారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందో ళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువ ంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉ ంటామంటూ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలో ప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనా కుపంపామని సీఎం గుర్తు చేశారు.




## కాకినాడ ఘటన

# దురదృష్టకం

### బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం: ప్రధాని మోదీ

- రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన



కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చే శారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొ న్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. “కాకినాడ జిల్లాలోని బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను” అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దే వుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

## నాంపల్లి కోర్టుకు హాజరైనసిఎం రేవంత్



హైదరాబాద్, ఫిబ్రవరి28 : హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజర య్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆ యన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నా రు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్ని కల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగం గా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

### ఏడాదిలో అందుబాటులోకి రానున్న

# వరంగల్ విమానాశ్రయం

వరంగల్:తెలంగాణలో విమానయాన రంగం విస్తరణకు మార్గం సుగమం అవుతోంది. రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్‌లో వి మానాశ్రయం ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న మామునూరు ఎయిర్‌స్ట్రిప్‌ను పూర్తిస్థాయి వాణిజ్య విమానా శ్రయ ంగా మార్చి, ఏడాదిలోగా సేవలు అందుబాటులోకి తీసుకురావాల ని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉ ంది. త్వరలోనే దీనికి ఆమోదముద్ర లభించవచ్చని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించి, ఏడాదిలో పూర్తి చేయాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ప్రణాళికలు రచిస్తోంది. ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థల పెద్ద విమానాలు కూడా సులభంగా ల్యాండ్ అయ్యేందుకు వీలుగా రన్‌వేను 3 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు.




**కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో డీపీఆర్.. త్వరలో ఆమోదం పొందే అవకాశం**

### హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఫ్రాడ్ కేసులో

# ఆస్తుల అటాచ్

- ప్లాట్ల పేరుతో కస్టమర్లను మోసం చేసినట్లు ఆరోపణలు
- సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన రూ.14.63 కోట్ల ఆస్తుల అటాచ్

హైదరాబాద్: ప్లాట్ల పేరుతో సామాన్యులను మోసగించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోనల్ అధికారులు కీలక చర్యలు తీసుకున్నారు. ‘సాయి సూర్య డెవలపర్స్’ సంస్థకు చెందిన రూ.14.63 కోట్ల విలువైన స్థిరాస్తులను మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద తాత్కాలికంగా అటాచ్ చేశారు. సాయి సూర్య డెవలపర్స్ ప్రొప్రైటర్ సతీష్ చంద్ర గుప్తా, మరికొందరిపై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించిం ది. నిందితులు ప్రజల నుంచి డబ్బు వసూలు చేసి, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని పోలీసుల చార్జిషీట్‌లో పేర్కొన్నారు.







## కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు...

హైదరాబాద్, ఫిబ్రవరి 28,: హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీపీ సజ్జనార్ వెల్లడించారు. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్కు వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కేబీఆర్ పార్కు చుట్టూ రానున్న 2 ఏళ్లలో 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాత్రివేళల్లో పనులు కొనసాగుతాయని తేల్చి చెప్పారు.విశ్వ నగరంగా మారిన హైదరాబాద్‌లో ట్రా ఫిక్‌ను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నియంత్రించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత 12 ఏళ్లలో హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, స్టీల్ బ్రిడ్జిలను నిర్మించారు. దీంతో రోజురోజుకూ పెరుగుతున్న నగర జనాభాకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచిచూడాల్సిన దుస్థితి నగరవాసులకు కలుగుతోంది. అయితే వాటిని కూడా తప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### దేవాలయాలు, మఠాలను మింగాలన్న

# ఆలోచన ఎందుకు..?

- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అ మ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టు ముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకా లే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు.






**ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు ప్రతిదాడులకు దిగిన ఇరాన్...**

# మరోమారు యుద్ధమేఘాలు

టెలిఅవీవ్, ఫిబ్రవరి28 : మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకు న్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయె ల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు విని పించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్‌అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్‌అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్‌అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది.

### మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక..

## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య..!



వికారాబాద్: వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టే బుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరా ల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డు గా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబు ల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. బలిజ దివ్య మృ తదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### లండన్ అగ్నిప్రమాదంలో..

## నిజామాబాద్ యువకుడు మృతి

నిజామాబాద్, ఫిబ్రవరి28 : లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఏపి కి చెందిన గొంతి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన సాయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఒకే రూమ్‌లో ఉంటున్న వీరు ఎంబీఏ పూర్తిచేసి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అగ్నిప్రమాదం నుంచి తప్పించుకున్న మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. లండన్ డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లోని రెండు అంతస్తుల నివాసంలో రెండు రోజుల క్రితం గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

## సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన జవహర్ విద్యాలయం

అశ్వారావుపేట ఫిబ్రవరి 28 ప్రజాదర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా జవహర్ విద్యాలయంలో జాతీయ సైన్స్ డే వేడుకలు శనివారం పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఏర్పాటు చేశారు. భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ ఆవిష్కరించిన 'రామన్ ప్రభావం'ను గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేగా జరుపుకుంటామని ఉపాధ్యాయులు తెలిపారు. శాస్త్ర విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సౌరశక్తి నమూనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఆవిష్కరణలు, రోబోటిక్స్ నమూనాలు, రసాయన ప్రయోగాలు వంటి పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను విద్యార్థులు స్పష్టంగా వివరించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు సంతపూరి భారతి దేవి, కరస్పాండెంట్ మైథిలి ప్రవీణ్ పాల్గొని కార్యక్రమంలో మాట్లాడుతూ శాస్త్రం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, పరిశోధనాత్మక దృక్పథం పెంపొందించు కోవాలని సూచించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, మరింత సృజనాత్మకతతో ముందుకు సాగాలని ప్రేరేపిం చారు. ముగింపులో ఉత్తమ ప్రాజెక్ట్‌లను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. మొత్తం మీద జవహర్ విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ డే వేడుకలు విద్యార్థులకు విజ్ఞానవంతమైన అనుభూతిని అందించాయి.



## స్వయంబూ శ్రీ గజగిరి లక్ష్మీనరసింహ స్వామి (పానకాల; స్వామి) వారి కళ్యాణ మహోత్సవం ఆలయ విశిష్టత

### 02-03-2026 రాత్రి 10 గంటల నుండి తిరుకల్యాణం తదుపరి మంగళ శాసనం



ప్రజా దర్బార్ చింతకాని ఫిబ్రవరి 28..(ప్రతినిధి) చింతకాని మండలం సీతంపేట గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మహత్యాన్ని గుడి నిర్వహణ అధికారి చుండురు రామ కోటేశ్వరావు మరియు గుడి ప్రధాన అర్చకులు ఫణిహారం వెంకటరమణాచార్యులు వారి మాటల్లో తెలుసుకుందాం...పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తెలంగాణలోని ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని సీతంపేటలో ఉంది. స్వామి కొలువై ఉన్న కొండ ఏనుగు ఆకారంలో ఉంటుంది కాబట్టి ఈ ఆలయాన్ని గజగిరి నరసింహ స్వామి క్షేత్రం అని కూడా పిలుస్తారు. స్వామివారు ప్రతిరోజూ పానకాన్ని నైవేద్యంగా స్వీకరిస్తారు కాబట్టి, భక్తులు ఆయనను భక్తితో పానకాల స్వామి అని పిలుస్తారు. తన భక్తుల అన్ని కోరికలను తీర్చేవాడు కాబట్టి స్వామిని "కొంగు బంగారం" అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం 500 సంవత్సరాలకు పైగా పురాతనమైనదని చెబుతారు మరియు పురాతన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పర్వత శిల మీద చూడవచ్చు. ఈ శిల స్వామి ముఖాన్ని సూచిస్తుంది మరియు భక్తులు స్వామి నోరు విశాలంగా తెరిచి ఉండటం చూస్తారు. బెల్లం మరియు నీటితో తయారు చేసిన పానకాన్ని నైవేద్యం సమర్పించడం ఆలయంలో ఒక సాధారణ ఆచారం. తమ ప్రతిజ్ఞలను నెరవేర్చుకోవడానికి, భక్తులు ఈ పానకాన్ని అర్చక స్వామి ద్వార సమర్పిస్తారు మరియు ఆయన దానిని సంతోషంగా స్వీకరిస్తారు. తన నోటిలో పానకం పోసుకుంటూ వింతైన గర్జన శబ్దం ద్వారా సంతృప్తి చెంది తాగుతారు. పూజారి ఎంత పోసినా, దానిలో సగం మాత్రమే ప్రసాదంగా తీసుకోవడానికి మిగిలి ఉంటుంది. ఇక్కడ అనుభవించగల మరో వింత విషయం ఏమిటంటే ఏ రకమైన కీటకాలు లేవు. పానకం తయారీకి తెచ్చిన బెల్లం గర్భగృహ సమీపంలో సమృద్ధిగా కనిపించినప్పటికీ, ఈ భారీ మొత్తంలో పానీయం బయటకు రావడానికి మార్గం లేదని గమనించవచ్చు. ఇదంతా కూడా స్వామి యొక్క మహత్యం గా భక్తులు భావిస్తారు పానకం ఎక్కడికి, ఎలా వెళుతుందో ఎవరికీ తెలియదు, మొత్తం ప్రదేశం ఎల్లప్పుడూ ఎండిపోతుంది. కారణం ఏదైనా, ఆలయంలో ఉన్న పవిత్రత మరియు దైవత్వం ప్రతి భక్తుడిని సీతంపేటను మళ్లీ మళ్లీ సందర్శించేలా చేస్తుంది. గుహలు మరియు బండరాళ్లతో చుట్టబడిన ఈ రాతి పర్వతంపై ఉన్న ఆలయం సహజ సౌందర్యానికి ప్రతిరూపం. ఈ ఆలయంలో, ఆలయం యొక్క తూర్పు భాగంలో శ్రీ రంగనాథుడు పానకాల స్వామికి ఎదురుగా ఉన్నాడు. అలాగే వరాహస్వామి విగ్రహాన్ని ఆలయం లో ఉత్తర ముఖంగా త్రివక్రమ భంగిమలో చూడవచ్చు. భక్తులు లక్ష్మీ దేవిని కూడా కూర్చున్న భంగిమలో పూజిస్తారు. సాధారణంగా ద్వారపాలకుల విగ్రహాలు (ద్వార పాలక) గర్భగుడి ద్వారం దగ్గర (గర్భగుడి) ఆలయ ప్రవేశ ద్వారం వైపు కనిపిస్తాయి. కానీ ఈ ఆలయంలో వారు వేర్వేరు దిశల్లో చూస్తున్నారు, ఇది చాలా అరుదైన దృశ్యం. మీరు అదే కొండపై కొంచెం పైకి వెళితే, మీరు మరొక చిన్న గుహలో సీతమ్మ పాదాలను చూడవచ్చు. శతాబ్దాలుగా ఆలయం పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం పూజలు నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం పవిత్ర పాల్గుణ మాసంపౌర్ణమి రాత్రి, స్వామి కల్యాణం ఘనంగా జరుపుకుంటారు. ఈ వేడుకను చూడటానికి భక్తులు వివిధ ప్రాంతాల నుండి గుమిగూడతారు. స్థలపురాణం ప్రకారం, సుమారు 500 సంవత్సరాల క్రితం, ఈ ప్రాంతాన్ని భూపతి రెడ్డి అనే భూస్వామి (జమీందార్) పాలించాడు. అతనికి పిల్లలు లేనందున అతను తన ఇష్ట దేవుడు అయిన నరసింహ స్వామిని పూజించాడు. ఒకరోజు, నరసింహుడు అతని కలలో కనిపించి, ఆకాశంలో ఒక నక్షత్రం రూపంలో వస్తానని చెప్పి, దానిని అనుసరించమని కోరాడు. ఆ నక్షత్రం అదృశ్యమయ్యే ప్రదేశంలో ఒక ఆలయాన్ని నిర్మిస్తే, తనకు పిల్లలు పుడతారని స్వామివారు చెప్పాడు. ఆ సంఘటన తర్వాత, భూస్వామి తన రాజభవనం నుండి బయటకు వచ్చి పండితుల సహాయంతో ఆకాశంలో ఒక కాంతిని చూశాడు. ఆ తరువాత అతను వెలుగును అనుసరించాడు మరియు అందరూ చూస్తుండగా, ఆ కాంతి సీతంపేట కొండలపైకి వెళ్లి అదృశ్యమైంది. కొండపై ఉన్న స్వామి విగ్రహాన్ని గుర్తించిన తరువాత, భూస్వామి అక్కడ ఒక ఆలయాన్ని నిర్మించాడు. తరువాత అతనికి పిల్లలు పుట్టారు. కొన్ని సంవత్సరాల తరువాత, భగవంతుడు స్వయంగా సీతంపేటకు భక్తుడి రూపంలో వచ్చాడు. భూస్వామిని చూడగానే, తనకు దాహం వేస్తోందని చెప్పి, తనకు తాగడానికి పానకం తయారు చేయమని భూపతి రెడ్డిని అడిగాడు. ఆ ఇంటి యజమాని వెంటనే ఒక కుండ నిండా పానకం తయారు చేసిన పానకాన్ని స్వామివారు నోటిలో పోసుకున్నాడు. ఆ భక్తుడు ఆ పానకంలో సగం తాగి, మిగిలిన సగం ముట్టుకోకుండా వదిలేశాడు. ఆ సంఘటన తర్వాత పానకం భగవంతుడికి సమర్పిస్తే, ఆ పానకం సగం మాత్రమే అందుతుంది. అప్పటి నుండి పానకం దేవునికి నైవేద్యం అయింది. ఒకరోజు పన్ను వసూలు చేయడానికి వచ్చిన ఒక అధికారి పానకం తాగడం గురించి ఎగతాళి చేసి తన వేలును స్వామి వారి నోటిలో పెట్టినాడు. అందరి ముందు స్వామివారు ఆ అధికారి వేలును




అతని నోటికి తగిలించాడు. చాలా రోజులు స్వామిని పూజించిన తర్వాత, స్వామి తన వేళ్లను విడిచిపెట్టాడు. ఈ సంఘటన తర్వాత, ఆ అధికారి భూస్వామి అనుమతితో గజగిరి లక్ష్మీ నరసింహ స్వామికి నైవేద్యంగా పర్వతం చుట్టూ ఉన్న భూమిని దానం చేశాడు. ఐదు శతాబ్దాలకు పైగా పురాతనమైన ఈ మందిరాన్ని భూపతి రెడ్డి వారసుడు ఉపేందర్ రెడ్డి సంరక్షిస్తున్నాడు. నిజాం పాలనలో, రాజు ఆలయానికి 150 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చాడు. 1994లో, రోజువారీ కైంకర్యం చూసుకోలేక, ఉపేందర్ రెడ్డి సీతంపేట ఆలయాన్ని నాగులవంచ శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీతో కలిపాడు. అయితే, ఆలయంలోని చాలా అభివృద్ధి పనులు దాతల మద్దతుతో జరుగుతున్నాయి. ఖమ్మం పట్టణం నుండి 25 కి.మీ దూరంలో మరియు నాగులవంచ రైల్వే స్టేషన్ నుండి 4 కి.మీ దూరంలో ప్రకృతి రమణీయ కొండ గుహల మధ్యలో ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ చారిత్రాత్మక పుణ్యక్షేత్రం దక్షిణ తెలంగాణ జిల్లాల వివిధ ప్రాంతాల నుండి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని పొరుగు మండలాల నుండి భక్తులను ఆకర్షిస్తుంది. గజగిరి క్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఏమాత్రం తీసిపోకుండా అదేవిధంగా మరియు అతి చిన్న రాష్ట్రంలో ఆలయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి ఆశాజనకమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. పక్కనే ఉన్న పెద్దగుట్ట మీద కూడా శివాలయం ఏర్పాటు చేశారు,పర్యాటక శాఖ పర్యాటక అతిథి గృహాన్ని నిర్మించడానికి, ఫుడ్ కోర్టును ఏర్పాటు చేయడానికి మరియు గుహలను అభివృద్ధి పరచటానికి చొరవ తీసుకోవాలి, తద్వారా భక్తులను పెద్ద ఎత్తున ఆకర్షించవచ్చు. సమగ్రంగా అభివృద్ధి చేస్తే, ఆలయాన్ని "తెలంగాణ స్వంత మంగళగిరి"గా ప్రచారం చేయవచ్చు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.:జిల్లా కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలలో కొనసా గుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివ రాలు, సీసీ కెమెరాల ఏర్పాటు మరియు వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు మరియు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థు లు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ పుస్తకాలను, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రా నిక్ పరికరాలను తీసుకురాకుండా ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించాకే ఆయా పరీక్ష హాల్స్ లోకి పంపించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక



చికిత్స చేసేం దుకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు సహా అన్ని గోప్య మైన (కాన్ఫిడెన్షియల్) పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 9సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బంధికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల బోథ్ లో సైన్స్ దినోత్సవం.. ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ మోడల్స్, ప్రయోగాలు



బోథ్ ప్రజాదర్బార్, ఫిబ్రవరి 28: ప్రభుత్వ ఉన్నత పాఠశాల బోథ్ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం, మానవుని చర్యలు--ప్రకృతి వైపరీత్యాల మధ్య సంబంధం వంటి అంశాలపై ఆకర్షణీయమైన మోడళ్లను ప్రదర్శించారు. అదేవిధంగా వివిధ సైన్స్ సూత్రాలకు సంబంధించిన ప్రయోగాలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజపల్లి నర్సయ్య మాట్లాడుతూ, సైన్స్ ద్వారానే దేశ ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక పరికరాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా అన్ని రంగాల్లో ఉత్పత్తులను పెంచి దేశాన్ని సుసంపన్నంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాదవ్ విజేశ్, రమేశ్, గంగయ్య, భూమేశ్, గజేందర్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవం

### కార్పొరేటర్ హరిచంద్

నిజామాబాద్ ఫిబ్రవరి 2 ప్రజాదర్బార్ ప్రతినిధి: పాఠశాల సమస్యలను తీర్చడానికి తన శక్తిమేర కృషి చేస్తానని, పిల్లలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అంటే తనకు ఎంతో గౌరవమని 13వ డివిజన్ కార్పొరేటర్ ధరం సోత్ హరిచంద్ అన్నారు. సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం లో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తాను తిలకించిన పిల్లల సైన్స్ ప్రదర్శనలు ఆలోచనత్మకంగా ఉన్నాయని అభినందించారు. త్వరలో పాఠశాలకు బోరు సౌకర్యం కల్పిస్తానని, తన పరిధిలో గల చిన్నచిన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని, పెద్ద సమస్యలను రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ల సహకారంతో సాధిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల పక్షాన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ పోశన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ఉజ్వల, ఉపాధ్యాయులు కే లలిత, డాక్టర్ సల్ల సత్యనారాయణ, డి గోపాల్, విద్యాసాగర్ డాక్టర్ ఎస్ . గంగాధర్ ,




ఘనపురం దేవేందర్, సుజాత, స్వరూప, లలిత, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు సుధను ఈ సందర్భంగా సత్కరించారు. గ్రామ పెద్దలు యాదేశ్ , విజయ్ కుమార్, బాబురావు, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్, వెంకటేశ్, కల్పన, రవికుమార్, ఆంజనేయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ విజేతలకు, గణతంత్ర దినోత్సవం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. దాతలు వెంకటేష్, కల్పనలను పాఠశాల పక్షాన సత్కరించారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి28(ప్రజాదర్బార్) ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యం చేయరాదని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వికారాబాద్ ఆద్వర్యంలో శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో 16వ వార్డు లోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగామెడికల్ క్యాంపును మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ప్రారంభించారు. ఈసందర్భంగా గడ్డం అనన్య మాట్లాడుతూ..ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వికారాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. పేదలకు సేవ చేయాలంటే డబ్బులు కాదు ముందుగా మంచి మనసు ఉండాలని అన్నారు. పేదలకు సేవ చేయాలనే తపన ఉన్న మా నాన్న, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని చూసే నేను కూడా చిన్న వయసులోనే రాజకీయాల లోకి రావడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య అన్నారు. మీ ఆశీర్వాదంతో 24 సంవత్సరాలకే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యానని, నాన్న ని ఆదర్శంగా తీసుకుని నా శక్తి



మేరకు నేను కూడా పేదలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలకు ప్రాముఖ్యత ఇస్తామన్నారు. సామాజిక సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి,, నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను, నా సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తెలిపారు. అనంతరం పదవ తరగతి బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్నులతో పాటుగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ ను అందజేసిన లయన్స్ క్లబ్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రేణుకాదేవి, వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్, లయన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ శ్రీని సుందర్ రావు, డిస్టిక్ చైర్మన్ లవకుమార్, వికారాబాద్ ప్రెసిడెంట్ సాధు సత్య నంద్ మరియు క్లబ్ సభ్యులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థినులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Sunday,March,1, 2026

# పిట్టలగూడలో విద్యుత్ సమస్యలపై పోరాటం



నందిగామ ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్):–రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని పిట్టలగూడ గ్రామంలో విద్యుత్ సమస్యలపై పోరాటం చేస్తూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నార పాలకవర్గ సభ్యులు. అందులో భాగంగా నందిగామ గ్రామ పంచాయతీ వార్డులలో నిరంతరం తిరుగుతూ విద్యుత్ దీపాల సమస్యలను సర్పంచ్ కొమ్ము కృష్ణ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ కొమ్ము కృష్ణ తెలుపుతూ గ్రామాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో వార్డు సభ్యుల సహకారంతో నందిగామ ను సమస్యలు లేని గ్రామంగా రూపకల్పన చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గంగిశెట్టి సరిత మురళి, ఉపసర్పంచ్ వెంకటేష్ ,ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహ, ఎర్రగారి రమేష్, గంగిశెట్టి శ్రీశైలం, అంతయ్య, తడకల జంగయ్య,శివ, నోకియా , తదితరులు పాల్గొన్నారు.


# చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ సందర్భంగాట్రాక్టర్ రివర్స్ పోటీలు

ప్రజా దర్బార్ చింతకాని ఫిబ్రవరి 28...(ప్రతినిధి)శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చింతకాని గ్రామంలో కొలువైన శ్రీ భూ నీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా చింతకాని గ్రామ యువశక్తి యూత్ ఆధ్వర్యంలో రెండుమండలాల( చింతకాని, బోనకల్ )ట్రాక్టర్ రివర్స్ పోటీలు ది 01.03.2026 ఆదివారం ఉదయం 10గంటల నుండ స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని చింతకాని యువశక్తి యూత్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది కావున చింతకాని, బోనకల్ మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 200 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి ఈ పోటీలో పాల్గొనగలరు తర్వాత మధ్యపానం సేవించిన వారు ఈ పోటీలకు అర్హులు కాదు కావున గమనించి రాగలరని కమిటీ వారు సూచించారు.

మొదటి బహుమతి:– 5016/–
ధాత:– మహేంద్ర ట్రాక్టర్ షోరూం ఖమ్మం వారు
చ రెండవ బహుమతి:–3016/–
కీర్తిశేషులు యండపల్లి కోటయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు గారు
చమూడవ బహుమతి:–2016/–
కీర్తిశేషులు తూము చిన్నసైదులు గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు తూము తిరపయ్య
– నాల్గవ బహుమతి:– 1516/–
కీర్తిశేషులు కొమ్మిని మంగయ్య గారి జ్ఞాపకార్థం కొమ్మిని రామారావు
– ఐదవ బహుమతి:– 1000/–
ధాత:– కొడవకంటి సైదులు గారు

02–03–2026 శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణంనీ రాత్రి 8 గంటల నుండి మొదలవుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణి వీక్షించి స్వామివారి అనుగ్రహ పాత్రలు కావాల్సిన కోరుతున్నాము.

# మెహర్ బాబా జన్మదినం సందర్భంగా నృత్య ప్రదర్శన



నిజామాబాద్ ఫిబ్రవరి 28: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని ఎల్లమ్మ గుట్టలో గల శ్రీ నటరాజ కళాక్షేత్రం లో గురువు రచ్చ నరేష్ ఆధ్వర్యంలో మెహర్ బాబా జన్మదిన సందర్భంగా నృ త్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నవ్య శ్రీ, అన్విత, సమీక్ష గౌడ్ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు.

# సిద్దార్థ విద్యార్థుల విద్యా ఉత్సాహం ఉప్పొంగింది

కీసర, ఫిబ్రవరి 28 ప్రజాదర్బార్: కీసరలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లయన్ టి. సత్యారెడ్డి,కరస్పాం డెంట్ సక్కుబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు, రోజువారీ జీవితంలో ఉపయోగపడే పలు వినూత్న ప్రాజెక్టులు,సైన్స్ మరియు గణిత సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి వినియోగం,స్మార్ట్ టెక్నాలజీ ఆధారిత నమూనాలు వంటి అంశాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సైన్స్ ఫేర్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంతో పాటు సృజనాత్మకతను వెలికితీసే వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేళాయే!

## గరుడ ప్రసాదం (సంతానప్రాప్తి)కు ప్రసిద్ధి గాంచినభక్తుల పాలిట కొంగుబంగారం- ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం








అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్) అన్నపురెడ్డిపల్లి కేంద్రం లో అతి పురాతన మహిమగల శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీర్చే స్వామి ప్రజలు విశ్వసిస్తుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా కల్యాణం నిర్వహిస్తుంటారు. ఈనెల 28 నుంచి 05 వరకు ఉత్సవాల నిర్వహణకు భక్తులకు సకలసౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు. అంగరంగవైభవంగా 02 వ తేదీ రాత్రి 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా కల్యాణమండపంలో నిర్వహిస్తారు. 17న శృంగార డోలోత్సవంతో ఉత్సవాలతో ముగుస్తాయి. ఆలయ చారిత్రక నేపథ్యం లో కాకతీయుల సామ్రాజ్యంలో అన్నపురెడ్డిపల్లి అనే సేనాని ఈ ప్రాంతానికి వచ్చినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆయన పేరునే గ్రామానికి అన్నపురెడ్డిపల్లి అని నామకరణం చేసారని ఆయన ఇక్కడ చిన్న గుడిని నిర్మించారు. అంతేకాక ఈ ప్రాంతంలో.రాముడు చెరువు, నల్లచెరువును కూడా నిర్మాణం చేశారు. అనంతరం ఈ ప్రాంతానికి వచ్చిన కళ్లూరి వెంకటప్పయ్య మాత్యులు 1870 ప్రాంతంలో గుడిని విస్తరింపజేసినట్లు తెలుస్తోంది. 1969లో ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లింది. 1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేశారు. నైజాం నవాబు కాలంలోనే అప్పటి నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వేలాది ఎకరాల భూమిని అగ్రహారంగా



ఇచ్చినట్లు సమాచారం. అందులో ప్రస్తుతం 2,300 ఎకరాల భూములు స్వామివారికి ఉన్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలువైపుల నుంచి వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది దేవాలయ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యంగా ఏర్పాటు చేస్తారు దూరం ప్రాంతాల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్ కర్యార్థం 1. సత్తుపల్లి నుండి కిష్టారం మీదుగా అన్నపురెడ్డిపల్ల కొత్తగూడెం నుండి అబ్బుగూడెం మీదుగా అన్నపురెడ్డిపల్లి కొత్తగూడెం నుండి ఎర్రగుంట మీదుగా అన్నపురెడ్డిపల్లి సత్తుపల్లి నుండి బుగ్గపాడు మీదుగా అన్నపురెడ్డిపల్లికి బస్సులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని. ఆలయానికి విచ్చేసే భక్తులకు ప్రతి డిపోల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుస్తాయి ఆలయఅధికారులుతెలిపారు...

# ఇజ్రాయిల్ పార్లమెంట్లో ప్రసంగించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ - ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు







జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్): ఇజ్రాయిల్ పార్లమెంట్లో మాట్లాడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు ఉగ్రవాదం ఎక్కడున్నఅది ప్రపంచశాంతికి ముప్పు వంటిదని తెలిపారు గాజ శాంతి ప్రణాళిక కు నరేంద్ర మోడీ మద్దతు తెలపడం జరిగింది అంతర్జాతీయ స్థిరత్వానికి భార త్–ఇజ్రాయిల్ బంధం ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించారు దీనిలో భాగంగా ఇజ్రాయిల్ పార్లమెంటు ఇజ్రాయిల్ దేశ అత్యున్నత పురస్కార మైన స్పీకర్ ఆఫ్ ది కాన్సెప్ట్ మెడల్ తో ఆ దేశ స్పీకర్ అమీర్ ఓహన్ నరేంద్ర మోడీని సత్కరించారుఈపురస్కారాన్ని అందుకున్న మొదటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నే ఈ పురస్కారాన్ని ఇజ్రాయిల్ అందిస్తూ ఈ విధంగా చెప్పింది ఇజ్రాయిల్–భారత్ విహాత్మక బలోపేతానికి నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని దాని గుర్తింపుగానే ఈ పురస్కా రాన్ని అతనికి సత్కరి స్తున్నామని తెలిపింది ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయిల్ తో భారత్ 17 రకాల ఒప్పందా లను కుదుర్చుకుంది దాని లో ముఖ్యంగా సైన్స్ టెక్నాల జీ రక్షణ భద్రత వాణిజ్యం పెట్టుబడులు వ్యవసాయం ఇరుదేశాల మధ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు గాజ శాంతి ఒప్పందానికి భారత్ సంపూర్ణం మద్దతును తెలిపింది అలాగే 2018లో పాలస్తీన అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ కాలర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ పాలస్తీన పురస్కారా న్ని నరేంద్ర మోడీ అందుకున్నారు ఈ విధంగా ప్రపంచ దేశాలతో సంబంధాలను ఏర్పాటు చేసుకొని భారతదేశం యొక్క ఆర్థిక వ్యవ స్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తు న్నారనిప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా భారతదేశాన్ని రూపు దిద్దడం కోసం మోది గారు అహర్నిషలు కష్టపడు తున్నారని జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం బిజెపి అధ్యక్షులు బోయనాగ రాజు తెలిపారు.

# ప్రపంచ టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఇచ్చిన హామీ మేరకు ఇద్దరికి రెండు కుట్టు మిషన్ లు పంపిణీ



అశ్వారావుపేట, ఫిబ్రవరి 28 ప్రజాధర్బార్ అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అతిథి గృహంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో టైలర్స్ యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన టైలర్లకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నల్లబోతుల వరలక్ష్మి, ఊడ ఉమాదేవి అనే ఇద్దరు మహిళలకు తన స్వంత నిధులతో రెండు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మినుగుల సుశీలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందేలా అన్ని విధాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎర్రంశెట్టి రంగనాథ్ నూతన ‘ఇందిరమ్మ’ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, పలువురు వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో బాపూజీ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ

ప్రజదర్బార్,కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి, 28, మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధ క్రీడల్లో విద్యార్థులు రాణించడంతో భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని బాపూజీ హై స్కూల్ చైర్మన్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు అన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్ కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో రాష్ట్ర మొత్తం నుంచి అన్ని జిల్లాలకు చెందిన సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ పాఠశాలకు చెందిన ఆవుల రోహిత్ బంగారు, రెడ్డిమల్లె వర్షిత కాంస్య పథకాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, గ్రాండ్ మాస్టర్ శ్రీకాంత్ క్రీడాకారులను అభినందించారు.





# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,28,కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 283 డివిజన్ బి .జె .ఆర్ నగర్ వాసులు ఎం.డి నూర్జహాన్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 1,75,000/– ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 1,75,000/– (ఒక లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాలను ఎం.డి నూర్జహాన్ కు శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి



నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 28,ప్రజాదర్బార్: విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కోప్పిశెట్టి అన్నారు. శనివారం జుక్కల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలతో పాటు పెద్ద ఎడ్గీ,ఖండేబల్లుర్, కౌలాస్, హంగిర్గ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పెద్ద ఎడ్గీ పాఠశాలలో సబ్ కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తర్వాత పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలలో సిద్ధపడి ఉండాలన్నారు. ఇప్పటినుండి రాత్రి పగలు కష్టపడి చదువుతే అనుకున్నది సాధించవచ్చాన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని అర్థం చేసుకోవాల న్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యాబో ధన అందించాలన్నారు. జుక్కల్ మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థాయిలో వచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ మారుతి,నాయబ్ తహసీల్దార్ హేమలత, ఎంఈఓ తిరుపతయ్య, గిర్దావర్ రాంపటేల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



చేవెళ్ల, ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్ ): జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ నమూనాలు, నీటి సంరక్షణ పద్ధతులు, సైన్స్ ఆధారిత ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రాజెక్టుల పనితీరు, ప్రయోజనాలను స్పష్టంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహనను చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండి పరిశోధనా మనోభావాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి పునాది అని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయని తెలిపారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం



దండేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం వెల్గనూరు ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సివి రామన్ చిత్ర పటానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి రాజన్న పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా 118 మూలకాలతో కూడిన నవీన ఆవర్తన పట్టిక చిత్రాన్ని రంగులతో వేశారు. అనంతరం పలువు విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీటిని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు వేణుగోపాల్, భూమన్న, గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మార్చి3వ,తేదీ 2026-"సంపూర్ణ చంద్రగ్రహం"

"ఖగోళంలో సంభవించేమార్పులలో భాగంగా ప్రతి సంవత్సరం దాదాపుగా గ్రహణాలు ఏర్పడుతుంటాయి. సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళల రేఖలోకి రావడం ద్వారా సూర్యకిరణాలు చంద్రుడి పై పడకుండా భూమి అడ్డుపడడంతో చంద్ర కిరణాలు భూమిపై ప్రసరింపబడవు. ఇది ఖగోళంలో జరిగేటువంటి చర్య కానీ మన భారతీయ సనాతన ధర్మం, పురాణాలు శాస్త్రాల ప్రకారం రాహు యొక్క కేతు యొక్క చెడు దృష్టికి సూర్య,చంద్రులు గురి కావడం. అనగా రాహుకేతులు సూర్యచంద్రులను సంపూర్ణంగా ఆక్రమించుకోవడం దీనినే గ్రహణంగా సంభోదిస్తాము. ఆ సమయంలో సూర్యచంద్రుల నుండి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాల దుష్ప్రభావం ప్రకృతి పైన, మానవుల పైన, భుజించే ఆహార పదార్థాల పైన, పడి చెడు ఫలితాన్ని ఇస్తాయని మన శాస్త్రాలు పురాణాలు పేర్కొనడం జరిగింది. అందులో కొన్ని గ్రహణాలు మనంనివసించేప్రాంతాలలో, దేశాలలో కనిపించవచ్చు, కనిపించకపోవచ్చు ముఖ్యంగా ఈ గ్రహణాలు కనిపించిన ప్రాంతంలోనే వాటి ప్రభావం ఆయా ప్రాంతాలపై, రాశులవారి పై ఉంటుందని జ్యోతిష్య శాస్త్రకారులు పేర్కొనడం జరిగింది. "గ్రహణాలు కనిపించని ప్రాంతంలో ఎలాంటి నియమాలు వంటిపాటించాల్సిన అవసరం ఉండదు." ప్రస్తుతం ఈ సంవత్సరం మార్చి 3వ,తేదీ2026 మంగళవారం "కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం" ఏర్పడుతుంది. ఇది దాదాపు మన భారతదేశం అంతా కనిపిస్తుంది. విశ్వావస నామ సంవత్సర పాల్గుణ పౌర్ణమి మంగళవారం – పుబ్బ నక్షత్రమందు కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం గ్రహణం పాక్షిక స్పర్శ – మ.3-20ని.లనుండి సంపూర్ణ స్థితి – సా. 4-34 ని. గ్రహణం మధ్య కాలం సా.5-03ని.లకు గ్రహణం విడుపు ప్రారంభం -- సా.5-30ని.లనుండి గ్రహణంముగింపు--సా.6-47ని. పూర్తి గ్రహణ పుణ్య కాలం--- 3గం.ల-29నిలు "గ్రహణం ముందు వేధ తరువాత గ్రహణశూలగా పరిగణింపబడును" మార్చి3వ, తేదీ ఉదయం 8 గంటల నుండి గ్రహణ వేధ ఆరంభమగును. కాబట్టి దేవాలయాలన్నీ కూడా ప్రాతః కాలం లోనే పూజాది కార్యక్రమాలు ముగించి, 6గంటల నుండి మూసి వేయవలెను. ఉదయం 11 గంటల వరకు భోజనాధి కార్యక్రమాలన్నీ ముగించుకోవలెను. పసి పిల్లలకు వృద్ధులకు వ్యాధిగ్రస్తులకు ఈ నియమాలు వర్తించవు . నిలువ ఉంచిన ఆహార పదార్థాలపై –గరికపోచలులి వేసుకోవలెను. గరుకలకు దర్భలకు కాస్మోటిక్ రేడియేషన్ దుష్ప్రభావాన్ని తొలగించే శక్తి ఉంటుందని ఆయుర్వేద శాస్త్రంతెలియజేస్తుంది. గ్రహణం ముగిసిన పిదప శుద్ధ బింబ దర్శనానంతరం అనగా రాత్రి 7 గంటల నుండి ఇండ్లు శుద్ధి చేసుకుని,ఆహార పదార్థాలు వండుకొని భుజింపవలెను. మరో గమనించవలసిన ముఖ్య విషయం ఏమిటంటే..?ఈరోజు ఫాల్గుణ పౌర్ణమి –హోళీ పండుగ కూడా మరి హోలీ రోజు గ్రహణం సంభవిస్తున్నందున హోలీ ఆడుకోవాలా వద్దా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రహణం మధ్యాహ్నం ఉన్నందున ఉదయం ఆరు గంటల నుండి మ.12, వరకు హోలీ వేడుకలు జరుపుకోవచ్చులి ముఖ్యంగా గర్భిణి స్త్రీలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు వారు యధావిధి గా మందులు వేసుకోవచ్చును. గ్రహణాన్ని ప్రత్యక్షంగా చూడరాదు. చూడవచ్చు. వీరు సా. 6నుండి 7గం.ల మధ్య ఎలాంటి పనులు చేయకుండా విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది. అత్యవసర పరిస్థితి ఏర్పడినవారు ఆసుపత్రికి వెళ్ళవచ్చును. ముఖ్యంగా పుబ్బ ,మఖ నక్షత్రాలు సింహ,కర్కాటక రాశి వారు గ్రహణం ప్రత్యక్షంగా చూడరాదు. వారు తెల్లవారి అనగా బుధవారం రోజు పురోహితుల సలహాలను అనుసరించి,దేవాలయానికి వెళ్లి తగిన శాంతి జరిపించుకోవలెను. అశ్వత్థ వృక్షానికి ప్రదక్షిణాలు చేయడం మంచిది అలాగే సువర్ణ చంద్రబింబం,నాగ ప్రతిమ, రాగి పాత్ర, నెయ్యి, తెల్లని వస్త్రం, బియ్యం, ఉలువలు దక్షణతో బ్రాహ్మలకు దానం ఇచ్చినచో గ్రహణ అరిష్టం తొలగిపోవును. ప్రస్తుత తరుణంలో బంగారం వెండి ధరలు చాలా పెరిగిపోయినందున, ప్రత్యామ్నాయంగా బంగారి పిసరు కలిపిన పంచలోహాల ప్రతిమలు కూడా ఇవ్వవచ్చును. ఈ విషయంలో మీ పురో హితులం సంప్రదిస్తే వారు చక్కని సలహాలు సూచిస్తారు. ముఖ్యంగా దానధర్మాలు అనెడివి మన శక్తిని అనుసరించి చేయాలి. ఆరోజు దేవాలయానికి వెళ్లడానికి వీలుపడని వారు మరుసటి రోజు కూడా వెళ్లి శాంతి జరిపించుకోవచ్చును. అది కూడా వీలు కానటువంటివారు ఇంట్లో తల్లిదండ్రులకు గురువులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నమస్కారించి, విష్ణు సహస్రనామ పారాయణం, ఆదిత్య హృదయం ,రామరక్షా స్తోత్రం,హనుమాన్ చాలీసా మొదలగునవి పఠించడం, గోశాలకు వెళ్ళి, గోవులకు నానబెట్టిన ఉలువలు, గో గ్రాసం సమర్పించి ,వీలైతే వాటికి ప్రదక్షిణ నమస్కారాలు చేసినచో గ్రహణం దోషం తొలగిపోవును. మనం చేసే పూజ మన ఆత్మను పరమాత్మతో అనుసంధానం చేసే విధంగా ఉండాలి. అలాగని నవగ్రహాలపై ధాన్యాలు పోయడం , శనికి విచ్చలవిడిగా నూనె పోయడం శక్కర తీసుకువెళ్లి చెట్ల బోదలో కుమ్మరించడం లాంటివి చేయకూడదు. ఏదైనా పదార్థాలను వస్తువులను వృధా చేయరాదు. పునాదిలేని భవనం ఎలా కూలిపోతుందో భక్తి,ధర్మం లేని పూజ కూడా అలాగే నిష్ఫలమవుతుంది. కావున గ్రహణం విషయం లో సోషల్ మీడియాలో వచ్చే భయంకరమైన వార్తలను చూసి ఆందోళన పడకూడదని మనవి. ముఖ్యంగా ఆరోజు తల్లిదండ్రులకు శ్రార్ధ కర్మలు నిర్వహించేవారు ఆరోజు ఉపవసించి,తెల్లవారి యధావిధిగా ఆచరించవలెను. ఇక ఈ గ్రహణం మన భారతదేశంలో పాటు అమెరికా లో కొన్ని ప్రాంతాలు,(న్యూయార్క్, వాషింగ్టన్ ,కాలిఫోర్నియా) లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ,ఇటలీ,బ్యాంకాక్, దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా, సింగపూర్, జపాన్,ఇండోనేషియా మొదలైన దేశాల్లో కనిపిస్తుంది



" సర్వేజనా సుఖినోభవంతు"-కాందూరి వేంకటేశ్వర్లు
వరాహమిహర కన్సల్టెన్సీ-(జ్యోతిష్య ,వాస్తు నిలయం)
రోడ్ నెంబర్ --- 05-శ్రీనగర్ కాలనీ,కరీంనగర్

## దట్టమైన పొగలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

### - కంపు కొడుతున్న డంపింగ్ యార్డ్ - విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం - డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి - సూర్యాపేట మహబూబాబాద్ హైవే రోడ్డుపై ధర్నా...

మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 28:- గిరిపురం ఎక్స్ రోడ్ గుండెపూడి సరిహద్దు గల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన మరిపెడ మున్సిపాలిటీకి సంబంధించిన డంపింగ్ యార్డ్ కారణంగా, గుండెపూడి కస్తూర్బా స్కూల్ విద్యార్థులు,ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, సతమతమవుతున్నారు. ఇది కాల్చినప్పుడు వచ్చే పొగ వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం పర్యావరణ రక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించి, ఇతర అనుకూలమైన ప్రాంతానికి తరలించాలని చెత్తను పోయడానికి వచ్చిన ఐదు వాహనాలను ఎదురుపడి మహబూబాబాద్ సూర్యాపేట పై బైఠాయించి ధర్నా నిర్వహించిన,గిరిపురం గ్రామయువకులు,భాదితుల,గ్రామస్తులు, జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయు,గాలి నాణ్యత తగ్గుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డంపింగ్



యార్డ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు,పట్టణానికి దూరంగా చెత్తను పడేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్ బాదావత్ జనార్ధన్, యువకులు పట్ల వంశీ, మనోజ్, పవన్, నాగేంద్రబాబు, హుస్సేన్,దేవేందర్, రాజేష్, సంతోష్,ఊప్ల,వెంకన్న, రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దర్జీల బతుకులు దినంగా మారాయి

### ఇబ్రహీంపట్నంలో ఘనంగా అంతర్జాతీయ దర్జీల దినోత్సవం.

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దర్జీల దినోత్సవం (టైలర్స్ డే) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ ఐ. చందర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బట్టను ఒక అందమైన ఆకృతిగా మార్చి మన అందాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడే వ్యక్తి దర్జీ అని ప్రస్తుతం మార్కెట్ లో అన్ని చేతివృత్తులకు డిమాండ్ తగ్గి పని లేకుండా పోయిందని, రెడీమేట్ వస్తువులు వచ్చినప్పటినుండి దర్జీలకు పని లేకుండా పోయి దర్జీల జీవనాధారం కూడా కష్టతరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం సభ్యులు జి.విఠలయ్య, టీ.శంకరయ్య,



ఆర్.కుమార్, ఆర్. సురేష్, ఎం.బసప్ప, పి.నాగరాజు, ఎం.నాగేశ్వర్, జి.అశోక్, కె.వెంకటేష్, టి.అనిల్, జి.కృష్ణ, జి.శ్రీధర్, జి.వెంకటేష్, పి.నరేందర్, ఎం.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన

### - మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరు - బంజారా సమాజ ఐక్యతకు పిలుపు



రంగారెడ్డి ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్):- షాద్‌నగర్ పట్టణంలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మాహారాజ్ మరియు పరివార దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలోని బంజారా భక్తులు, పెద్దలు, మహిళలు, యువత భారీగా తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరై, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, బంజారా సమాజానికి శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మార్గదర్శకుడని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి, ఐక్యతకు ఆయన బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని తెలిపారు. సంత్ సేవలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దిక్సూచి అని పేర్కొన్న ఆమె, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపనకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళహారతులతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బంజారా సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం షాద్‌నగర్ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

## టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



ముత్తారం,ఫిబ్రవరి28(ప్రజాదర్బార్ )ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో టీబీ స్టేట్ ఇంపాక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ సమక్షంలో ఓడేడు,మచ్చుపేట గ్రామపంచాయతీల పరిధిలో టీబీ చాంపియన్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ వ్యాధి నివారణకు సంబంధించిన మారిన విధానాలు,చేపట్టాల్సిన కార్యాచరణలు,ప్రజల్లో అవగాహన పెంపొందించే మార్గాలపై చర్చించారు. టీబీ వ్యాధి లక్షణాలు,జాగ్రత్తలు,పరీక్షలు ఎప్పుడు చేయించుకోవాలి,ఒకవేళ టీబీ పాజిటివ్‌గా నిర్ధారణ అయితే మందులు ఎలా వినియోగించాలి వంటి అంశాలపై వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం లేదా అధిక జ్వరం కొనసాగితే వెంటనే టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు,అవసరమైన మందులు ఉచితంగా అందిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్లలో పర్యవేక్షణలో మందుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. టీబీ రోగుల పట్ల ప్రేమ,ఆదరణ చూపాలని,వారిని దూరం పెట్టకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ ఇంపాక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్,పల్లె దవాఖాన ఇంచార్జ్ బొల్లం దీప్తి,హెల్త్ సూపర్వైజర్ రమాదేవి,వైద్య సిబ్బంది సుజాత,లత,రజిత,కల్పన,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నాచారం, ఫిబ్రవరి 28( ప్రజాదర్బార్ ) విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కొరకు సిద్ధమైన విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నాచారం డివిజన్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న సాయి జన్ శేకర్ ను అభినందించారు. కాబోయే రోజుల్లో పిల్లలు బాగా చదివి ఎంబీబీఎస్ ర్యాంక్ కనుక సాధిస్తే స్పష్టంగా ఐదు సంవత్సరాలు చదివిపిస్తానని ఇప్పటికే సుమారు రెండు వందల మందికి ఫీజులు చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన

## బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాలు

ప్రజాదర్బార్,కరీంనగర్ : శనివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ను కరీంనగర్ లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జ్యోతి బాపులే మైదానంలో జ్యోతిబాపూలే , సావిత్రిబాయి పూలే విగ్రహాలు నెలకొల్పాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కు , కలెక్టర్ కు , మున్సిపల్ కమిషనర్ కు పళ్ళుమార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్టుగా వినతి పత్రం చెత్తకుండీలకే పరిమితమే తప్ప రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా కొత్తగా ఎన్నుకోబడిన మునిసిపల్ మేయర్ ఈ జ్యోతిబాపూలే మైదానంలో ఆది దంపతుల విగ్రహాలు నెలకొల్పాలని పత్రికా ముఖంగా విన్నవించుకుంటున్నామని తెలిపారు. నాగ కర్నూల్ లో కుమ్మెర జాతరలో జరిగిన బీసీలపై దాడి చేసి మరణానికి కారణం అయినటువంటి అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారందరినీ కఠినంగా శిక్షించాలని దానికి సహకరిస్తున్న ఎమ్మెల్యేలను రాజకీయ నాయకులు రాజీనామా చేయాలని కోరారు. మేరు కులవృత్తుల



సందర్భంగా టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపి మేరు సంఘ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్ , ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటిపల్లి మురళి , యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్ , కొత్తపల్లి మండల అధ్యక్షులు పిసర రాజశేఖర్ , ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య , ఆశిష్ గౌడ్ పురుషోత్తం తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన

# గ్రామదేవతలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

## - మాజీ మంత్రి రెడ్యానాయక్ , మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు డాక్టర్ ప్రమీల , మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి

మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 28:- మరిపెడ మండలం అజ్మీర తండ గ్రామపంచాయతీ లో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. సర్పంచ్ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అజ్మీరా రవి విజయ నాయక్ తండా ప్రజలకు ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత 2 గుంటల భూమిలో సొంత ఖర్చులతో ఎల్లమ్మ తల్లి ఆలయం,బొడ్రాయి శంకుస్థాపన చేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఎల్లమ్మ తల్లి ఆలయ భూమి పూజ శనివారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రెడ్యానాయక్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల పాల్గొని శంకుస్థాపన చేశారు.గ్రామ సర్పంచ్ అజ్మీరా రవి విజయ ఆలయ శంకుస్థాపన కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తండా సుభిక్షంగా ఉండాలని అర్చకులు వేదమంత్రాలతో ఎల్లమ్మ తల్లి ఆలయ భూమి పూజా చేశారు.వారు మాట్లాడుతూ తండాలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటల సమృద్ధిగా పండి,ధన్య గారంతో ఇల్లులు కలకడలాడాలని, చదువుతున్న యువతీ,యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకునే విధంగా తల్లి ఆశీస్సులు ఎప్పుడూ తండా ప్రజలపై ఉండాలని మొక్కుకున్నారు. తండాల అభివృద్ధి చెందితనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి కావున కొల్చిన భక్తులకు వరాలిచ్చే ఎల్లమ్మ తల్లి ఆలయం



నిర్మించుకోవడం ఎంతో పుణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,బీఆర్ఎస్ నాయకులు తేజవత్ రవీందర్ నాయక్, సర్పంచ్ నాగ నాయక్ ,దిగ్గర్ల ముఖేష్,సర్పంచ్ అయూబ్ పాషా,ఉప సర్పంచ్ భూక్యా కిసాన్, మాజీ సర్పంచ్ బానోత్ దేవిక శ్రీను,వార్డ్ మెంబెర్ అజ్మీరా బిచ్చు,నాగు,కాంగ్రెస్ నాయకులు అజ్మీరా వసంత శ్రీను నాయక్,శివ నాయక్,మాజీ సర్పంచ్ వేంకన్నా,మాల్సూర్ శారదా,పద్మావతి గుండుబాబు,గ్రామ పెద్దలు,మహిళాలు,భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బాలశాస్త్రవేత్తలుగా మారి ఔరా!

# అనిపించిన కాకతీయ విద్యార్థులు

## -- కాకతీయలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సిద్ధిపేట ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్) : సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు,ఉపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు చేసి, బాలశాస్త్రవేత్తలుగా మారి ఔరా!అనిపించి, అబ్బురపరిచారు. సైన్స్ ప్రాజెక్ట్ లను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రముఖులు పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చూసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ.....నేటి బాలలే రేపటి పౌరులు, ఈరోజు చేసిన సైన్స్ పరికరాలు రేపటి శాస్త్రవేత్తలుగా మారుస్తాయని ఉద్బోధించారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మహాత్ముల అడుగుజాడల్లో పయనించి, గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వల్ల,విద్యార్థులలోని సృజనాత్మకత బయటపడి వారిని ఉన్నతులుగా తయారు చేస్తుందన్నారు. అందుకోసం ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ,



వారిని నిరంతరం మంచి విషయాలను బోధించే, పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

## - సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు




ప్రజాదర్బార్, కరీంనగర్ :చట్టాలపై అవగాహనతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు.శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, టీనేజ్ దశలోనే ప్రతి విద్యార్థి జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్ తో పాటూ పోక్సో యాక్ట్ , ఐటి యాక్ట్, మోటర్ వెహికిల్ యాక్ట్ లాంటి చట్టాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. పిల్లలకు, విద్యార్థులకు చట్టాలు ఏంటి అంటే కుదరదని హెచ్చరించారు. చట్టాలు అతిక్రమిస్తే శిక్షలు తప్పవని అన్నారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అలరించింది. అనంతరం న్యాయమూర్తిని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, రిటెయినర్ లాయర్ నల్ల రాజేందర్, న్యాయవాదులు కోటగిరి వెంకట స్వామి, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, తెడ్డు ఆనంద్, ఆకుల సురక్ష, ఆకుల మానస, గురిజెలా గోపి, సామ అనిరుద్, తలారి రాజశేఖర్, బాస రాములు, ద్యావని సత్య నారాయణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, తరి పురుషోత్తం, ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సవిత, శారద, రవీందర్, మోహన్, సురేష్, నవీన్, దామోదర్, లక్ష్మి నారాయణ, రాజేంద్రప్రసాద్, హరిప్రసాద్, జ్ఞానేశ్వర్ లు పాల్గొన్నారు.

# ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎన్నిక

## అధ్యక్షుడిగా ఎం.మోహన్ రావు,ప్రధాన కార్యదర్శిగా ఏ.శంకర్‌రావు



జిల్లా అధ్యక్షులు :ఎం .మోహన్ రావు



జిల్లా ప్రధాన కార్యదర్శి :ఎ .శంకర్ రావు

టేకులపల్లి, ఫిబ్రవరి 28 ( ప్రజాదర్బార్ ): ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్‌పీఎస్‌టీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని శనివారం కొత్తగూడెంలోని ఆనంద ఖని జడ్పీహెచ్ఎస్ లో జరిగిన జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్ జిల్లా అధ్యక్షుడిగా ఎం.మోహన్ రావు (టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ), ప్రధాన కార్యదర్శిగా ఏ.శంకర్‌రావు (జడ్పీహెచ్ఎస్, నెల్లిపాక బంజర), గౌరవ అధ్యక్షుడిగా ఎన్.రాజశేఖర్ (ఏఎంఓ), గౌరవ కార్యదర్శిగా ఎస్‌కే.సైదులు (సీఎంఓ), కోశాధికారిగా ఎస్.యశోద (పాల్వంచ), మహిళా ప్రతినిధిగా జి.అనురాధ (కొత్తగూడెం), ఉపాధ్యక్షులుగా ప్రభు సింగ్ (ఇల్లెందు), జె.లక్ష్మి(రుద్రంపూర్), బి.బాసు (భద్రాచలం), సహాయ కార్యదర్శులుగా బి.బిచ్చ (ములకలపల్లి ), ఉమాదేవి (బూర్గంపాడు), డి.రామిరెడ్డి (పినపాక), టెక్నికల్ కార్యదర్శులుగా టి.పాపారావు (పాల్వంచ), సీహెచ్.శ్రీనివాస్ (భద్రాచలం), డివిజనల్ ఇన్‌చార్జులుగా కె.నాగేశ్వరరావు (మణుగూరు), డి ఏ రామకృష్ణ (భద్రాచలం), పి.దుర్గా శైలజ (పాల్వంచ), ఎం.ఎం. భాస్కరాచారి (దమ్మపేట ), బి.దేవిలాల్ (కొత్తగూడెం), ఎస్.శాంతకుమారి (జూలూరుపాడు), ఎం.రఘు (ఇల్లెందు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సంపత్ కుమార్, వివిధ మండలాలకు చెందిన ఫిజికల్ సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

# మార్చిలో వరుస సెలవులు

# ఒకే నెలలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి.

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28: రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెలలో (మార్చి) భారీగా సెలవులు రానున్నాయి. ఒక వైపు పరీక్షల సీజన్ మరో వైపు ఒంటి పూట బడులు కూడా ఈ నెలలోనే ప్రారంభమవుతుండడంతో పరీక్షల్లో విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. సెలవు రోజుల్లోనూ 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని అమలు చేసి యథావిధిగా ప్రత్యేక తరగతులు నిర్వహించేలా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ అన్ని జిల్లాల విద్యాశాఖా అధికారులను ఆదేశించారు. రీజినల్ జాయింట్ డైరక్టర్లు, మండల విద్యా శాఖాధికారులు రంగంలోకి దిగి విద్యార్థులను పూర్తి స్థాయిలో పరీక్షలకు సిద్ధం చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాలని కోరారు. సంతృప్తి కర స్థాయిలో పదోతరగతి ఫలితాలు రాని పక్షంలో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్ లను బాధ్యులుగా చెయాలని భావిస్తున్నట్టు సమాచారం. మార్చి నెలలో వారాంతపు సెలవులు(వీకెండ్స్), పండుగలు కలుపుకొని విద్యార్థులకు మొత్తంగా 11 రోజుల పాటు సెలవులు ప్రకటించనున్నారు. మార్చి 3న హోలీ, 19న ఉగాది పండుగ, 20వ తేదీన రంజాన్. 21న శనివారం వస్తుంది. 27న శ్రీరామ నవమి, 31న మహావీర్ జయంతి(ఆప్షన్ హాలీడే), 14న రెండో శనివారం కారణంగా పాఠశాలలకు సెలవు ఉండనుంది. వీటితో పాటు ఈ నెలలో 5 ఆదివారాలు ఉన్నా యి. ఇవి కూడా సెలవు దినాలుగా పరిగణించినా మార్చి నెలలో మొత్తంగా 11 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇదిలా ఉండగా, ఏపీలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు తెలంగాణలో మార్చి 10-25 తేదీల మధ్య పదో తరగతి పబ్లిక్ పరీక్షలు




జరగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒంటి పూట బడులు కూడా మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇదే సమయంలో విద్యాశాఖ అధికారికంగా ఒంటి పూట బడుల షెడ్యూల్ ప్రకటించింది. కొత్త టైమింగ్స్ ప్రకారం మార్చి 16 నుంచి స్కూళ్లు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పని చేస్తాయి. ఇప్పటికే అనేక పాఠశాలల్లో పదో తరగతి కోసం విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. సాధారణ పరీక్షలు మార్చి నెలలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వేసవి సెలవులు ఏప్రిల్ నాలుగో వారంలో మొదలై జూన్ రెండో వారం వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. మార్చి నెలలో బ్యాంకులకు కూడా 11 రోజులు సెలవులు ఉండనున్నాయి కావున ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని తగిన ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. బ్యాంకులకు ఈ మార్చి నెలలో ఐదు ఆదివారాలు ఉండగా, రెండవ శనివారం, నాలుగవ శనివారం యధావిధిగా సెలవులు ఉండగా, వీటితోపాటు హోలీ, ఉగాది, రంజాన్, శ్రీరామనవమి కలుపుకొని మొత్తంగా 11 రోజులు సెలవులు ఉన్నాయి.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

# నా చావుకు ఎవ్వరు కారణం కాదంటూ లేఖ

## ఒక వ్యక్తి వేదించడంటూ మృతురాలి అక్క ఆవేదన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి28(ప్రజాదర్బార్) వికారాబాద్ పోలీస్ శాఖలో విషాదం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో అందరితో కలివిడిగా ఉండే ఓ మహిళా కానిస్టేబుల్ మనస్తాపంతో తనువు చాలించింది. వికారాబాద్ పట్టణంలోని గంగారం సాయిబాబా కాలనీలో నివాసం ఉంటున్న దివ్య అనే కానిస్టేబుల్ శనివారం తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె రాసిన సూసైడ్ నోట్ ఇప్పుడు ప్రతి ఒక్కరినీ కన్నీటిపర్యంతం చేస్తోంది. మృతురాలు దివ్య ప్రస్తుతం ధరూర్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఆమె ఇంట్లో విగతజీవిగా పడి ఉండటం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ రఘుకుమార్ ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు దివ్య రాసిన ఆఖరి లేఖ (సూసైడ్ నోట్) లభ్యమైంది. తండ్రి మరణం తర్వాత కుటుంబంలో ఎదురవుతున్న పరిస్థితులే ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినట్లు లేఖ ద్వారా తెలుస్తోంది......నా చావుకు ఎవరూ కారణం కాదు. నాన్న మన మధ్య లేకపోవడం వల్లే మనకు ఇన్ని బాధలు వస్తున్నాయి" అని దివ్య ఆ లేఖలో పేర్కొన్నట్లు సీఐ వెల్లడించారు.తండ్రిని కోల్పోయిన వెలితిని భరించలేక, ఆ జ్ఞాపకాలతో ఏర్పడిన మానసిక సంఘర్షణ వల్లే ఆమె ఈ కఠిన



నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న దివ్య కుటుంబ సభ్యులు, సహచర పోలీసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. బాధ్యతాయుతమైన పోలీస్ వృత్తిలో ఉండి అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన దివ్య ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం తోటి ఉద్యోగులను కలిచివేస్తోంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపడుతున్నారు. మృతురాలు దివ్య అక్క తెలిపిన వివరాల ప్రకారం...ఒక వ్యక్తి ఫోన్ చేసి పెళ్లి చేసుకుంటానంటూ అనే వాడని,కానీ దివ్య ఒప్పుకొలేదన్నారు.ఒకానొక సారి అతను నాకు కూడా ఫోన్ చేశాడని దివ్య వల్ల అక్క తెలుపుతూ రోదించింది.

# ప్రజా ఆరోగ్యాన్ని రక్షించండి

# స్వచ్ఛంద సంస్థల నాయకులు

నర్సంపేట (ప్రజాదర్బార్)28 ఫిబ్రవరి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించిన కారణంగా నర్సంపేట పట్టణంలో ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కు డివిజన్ స్వచ్ఛంద సంస్థల నాయకులు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని ఫంక్షన్ హాల్స్, హోటల్స్, టిఫిన్ సెంటర్స్, టి సెంటర్స్ లలో ప్రజలు ఎక్కువగా అతి పలుచటి ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్స్ లను వాడుతూ అనారోగ్య బారిన( క్యాన్సర్) పడుతున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ వ్యాపార సంస్థల యజమానులను పిలిపించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా వారికి అవగాహన కల్పించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలని డివిజన్ స్వచ్ఛంద సంస్థల నాయకులు కోరడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ తగిన కార్యాచరణ రూపొందించి ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుటకు అన్ని వర్గాల ప్రజల సహకారంతో నియంత్రించుకుంటూ ప్రజా ఆరోగ్యాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ఏ.ఎస్.అర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థల సభ్యులు వెంకటస్వామి, తంగెళ్ల రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే..



కారేపల్లి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 28 సైన్స్ మన దైనందిన జీవితంలో ఒక భాగం. విద్యార్థులు ప్రశ్నించడం, పరిశోధించడం, ఆలోచించడం నేర్చుకోవాలని బ్రిలియంట్ స్కూల్ స్కారస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు అన్నారు..సింగరేణి మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సి వి రామన్ ఆవిష్కరణ అయిన గుర్తుగా జాతీయ సైన్స్ డే జరుపుకుంటన్నాము. పాఠశాలలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులతో పాల్గొన్నారు. ముఖ్యంగా అగ్నిపర్వత విస్ఫోటనం మోడల్, వర్షపు నీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం, వాయు కాలుష్యం నివారణ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయని, సైన్స్ మన దైనందిన జీవితంలో ఒక భాగం. విద్యార్థులు ప్రశ్నించడం, పరిశోధించడం, ఆలోచించడం నేర్చుకోవాలి" అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేశారు. బ్రిలియంట్ స్కూల్ నిర్వహించిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, మౌనిక, ముంతాజ్, ఉమా రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు...

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday,March,1, 2026

## మార్చి 2న దహనం.. 4న హోలీ.. హోలీ పండుగ పై బ్రాహ్మణుల స్పష్టత.



కొత్తూరు, ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్ ): తెలుగువారి వేడుకల్లో ఒకటైన హోలీ పండుగకు సంబంధించి వేద బ్రాహ్మణుల పరిశీలన, పంచాగం ద్వారా ధ్రువీకరణ చేసినట్లు నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయం పురోహితులు మణి మణి షణ్ముఖ చార్యులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగా పురోహితులు షణ్ముఖ చార్యులు మాట్లాడుతూ వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శాస్త్రానుకూలంగా నిర్ణయించిన ప్రకారం మార్చి 2వ తేదీన కామ దహనం, మార్చి 4వ తేదీన హోలీ కార్యక్రమాలు ఉంటాయని అయన వివరించారు. మార్చి మూడవ తేదీన చంద్రగ్రహణం ఉన్నందున పండుగ జరుపుకోకూడదని, ప్రత్యక్ష దైవం చంద్రుడు వేదనకు గురి అవుతున్న తరుణంలో పండగ నిర్వహించడం శాస్త్ర విరుద్ధమని వారు తెలిపినట్లు వివరించారు. కాబట్టి వేద బ్రాహ్మణులు నిర్ణయించిన 4వ తేది ప్రకారం ప్రతి ఒక్కరు హోలీ పండుగ వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు..

## తిరుమలగిరిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



ప్రజా దర్బార్/ తిరుమలగిరి ఫిబ్రవరి 28 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ సృష్టికర్త విలియం ఓవెల్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడూరు వెంకన్న మాట్లాడుతూ టైలరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మనిషికి హుందాతనాన్ని, ఆత్మ గౌరవాన్ని, తెచ్చిపెట్టే దుస్తులను దర్జీలు తయారు చేస్తామని, ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్, వెంకన్న, మధు, సీతారాములు, సోమయ్య, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు


## ఆకట్టుకున్న గౌతమ్ మోడల్ స్కూల్ విజన్ ఎక్స్ స్కూల్ ఎగ్జిబిషన్



నాచారం, ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్) కుషాయిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్ కుషాయిగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన విజన్ ఎక్స్ స్కూల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న వయసులోనే శాస్త్ర సాంకేతికత, సృజనాత్మక ఆలోచనలపై విద్యార్థులు చూపిస్తున్న ఆసక్తి అభినందనీయ మని తెలిపారు. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తులో గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగడానికి దోహదపడతాయన్నారు. ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన శాస్త్ర నమూనాలు, ప్రయోగాలు, వినూత్న ప్రాజెక్టుల ను ఎమ్మెల్యే గారు ఆసక్తిగా పరిశీలించి, ఉపాధ్యాయులు, విద్యార్థుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డప్పు గిరి బాబు కోలా నరేష్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, జై కృష్ణ, మహిపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కొమ్ము రమేష్,సంపత్ కడియాల అనిల్,శేఖర్ నాయక్, బాలాజీ పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## సుల్తాన్ నగర్ లో పౌర హక్కుల దినోత్సవం

నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 28, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని పోలీస్,రెవెన్యూ,షెడ్యూలు కులాలశాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ శ్యాం మాట్లాడుతూ సైబర్ నేరాలు మోసాల గురించి అవగాహన కల్పించారు. షెడ్యూల్ కులాల వార్డెన్ విఠల్,గిర్దావర్ సాయిలు మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు.



## శాస్త్ర విజ్ఞానంతో మెరిసిన జాతీయ సైన్స్ దినోత్సవం



పర్వతగిరి, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 28:జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పీఎం శ్రీ టీజీఎస్డబ్ల్యుఆర్ఎస్/జూనియర్ కాలేజ్ (గర్ల్స్), పర్వతగిరిలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థినుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ప్రయోగాలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, పోస్టర్ మేకింగ్ పోటీలు, సైన్స్ మేళా, సైన్స్ ఎగ్జిబిషన్ వంటి పలు సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థినులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రాజెక్టులు, ఆవిష్కరణలను ఆవిష్కరించారు. అన్ని కార్యక్రమాల్లో విద్యార్థినులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సైన్స్ ఉపాధ్యాయులు జ్యోత్స్న, ప్రవళిక, స్వాతి, మాధవి, సంధ్య, రేష్మ, వీణతో పాటు ఉపాధ్యాయ బృందం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థినులు శాస్త్ర విజ్ఞానంపై లోతైన అవగాహన పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. అపర్ణ మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవం విద్యార్థినుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసి, విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు ప్రశంసలు అందుకున్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులపై దాడులను అరికట్టాలి :ఐఎంఏ వినతి



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ(ఫిబ్రవరి 28) ::ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు మరియు వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని కోరుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్,జనగామ శాఖ సభ్యులు జనగామ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ మహేంద్ర నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల బండ్లగూడ జాగీర్,రాజేంద్రనగర్ లోని క్రేయాన్స్ హాస్పిటల్ మరియు ట్విన్ సిటీస్లో నీ బటర్ఫ్లై హాస్పిటల్లో చోటుచేసుకున్న దాడులు వైద్యులలో భయాందోళనలు సృష్టించాయని,ప్రజలకు నిరంతర వైద్యసేవలు అందించడంలో అంతరాయం కలిగిస్తున్నాయని ఐఎంఏ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు వైద్యుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా,అత్యవసర వైద్యసేవలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు తమ వినతిలో వైద్యులపై,వైద్య సిబ్బందిపై మరియు వైద్య సంస్థలపై దాడుల విషయంలో తెలంగాణ మెడికల్ సర్వీస్ పర్సనల్ అండ్ మెడికల్ సర్వీస్ ఇన్స్టిట్యూషన్స్ చట్టం ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. దాడులకు పాల్పడిన నిందితులపై చట్టప్రకారం 3 నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ హామీ ఇవ్వాలని కోరారు .సమాజ హితం దృష్ట్యా వైద్యులకు భద్రత కల్పించడం అత్యవసరమని, ప్రజలకు నిరాటంకంగా వైద్యసేవలు అందేలా చట్టపరమైన రక్షణను అమలు చేయాలని ఐఎంఏ ప్రతినిధులు డీసీపీ ని కోరారు. ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో ఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె. బాలాజీ,కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్,మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి,డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్,డాక్టర్ రంజిత్ కుమార్,డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ విష్ణుశ్రీ తదితరులు పాల్గొన్నారు. వైద్యుల భద్రత -- ప్రజల ఆరోగ్య భద్రత అనే నినాదంతో ఐఎంఏ తమ ఆందోళనను వ్యక్తం చేసింది.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ



రంగారెడ్డి 28 ఫిబ్రవరి (ప్రజాదర్బార్):- షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయములో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని నిర్వాహకు లు కోరారు. మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, లక్ష్మారెడ్డి, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు పాల్గొన్నారు.

## బంజారా సమాజానికి సేవాలాల్ ఆధ్యాత్మిక దీపం

**--జిల్లా కేంద్రంలో ఘనంగా సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలు.:హాజరైన ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్.**



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 28. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్ 287 జయంతి వేడుకలు ఉత్సవ కమిటీ చైర్మన్ గూగులోత్. సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మతో కలిసి హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసద్గురు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక దారిదీపమని,ఆయన బోధనలు సమాజంలో నైతిక విలువలు, ఐక్యత, సేవాభావం పెంపొందించడానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సోదరభావం, క్రమశిక్షణ వంటి విలువలను ఆయన జీవితాంతం ఆచరించి చూపారని తెలిపారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి విద్య, ఉపాధి రంగాలలో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన మరియు బంజారా సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య ,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ ,ఆర్డీఓ హరికృష్ణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో బంజారా సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 28 :- మరిపెడ సీతారాంపురం హై స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ వేడుకలను మరిపెడ సిఐ రాజకుమార్ గౌడ్ ఎంఈఓ అనితా దేవి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కలిసి ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతిభచూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు బహుమతులు అందజేసి అభినందించారు. మరిపెడ మండలంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ఉపాధ్యాయులు పరిశీలించారు. సైన్స్ క్విజ్, వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సైన్స్‌తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, కరోనా వంటి కష్ట కాలంలోనూ మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేసి ఎన్నో దేశాల ప్రజలను కాపాడారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాగర్ కర్నూల్ మండల్ నూతన ఎంఈఓ గా ఉత్తర్వులు తయారుచేసిన డీఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)నాగర్ కర్నూల్ మండల విద్యాధికారిగా సీనియర్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ డి. కురుమయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో సీనియర్ హెడ్‌మాస్టర్లకు ఎంఈఓ బాధ్యతలు ఇవ్వాలనే నిబంధనల ప్రకారం కురుమయ్యకు నియామక పత్రాలను డీఈఓ రమేష్ కుమార్ అందజేశారు. గతంలో ఎంఈఓగా పనిచేసిన భాస్కర్ రెడ్డి, కురుమయ్య కంటే జూనియర్ కావడంతో ఆయనను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కురుమయ్యకు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడానికి పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగిస్తానని నూతన మండల విద్యాధికారి కురుమయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి - హెచ్.ఎం సుశీల

చిట్యాల పిబ్రవరి 28 (ప్రజాదర్బార్)నేటి బడి పిల్లలు రేపటి బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం బోడ సుశీల అన్నారు. చిట్యాల పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవంలో బాగంగా నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో కృత్రిమమేధస్సు అన్ని రంగాలలో కీలక భూమిక పోషిస్తుందన్నారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చు కుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాక్షించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన వర్షాధారిత సాగు, సేంద్రీయ వ్యవసాయం,వాయు పీడనం,గ్లోబల్ వార్మింగ్, ఆహారపు గొలుసు,ఆక్సిజన్ తయారీ, హైడ్రోజన్ తయారీ, సూర్య గ్రహణాలు వంటి ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు ఎ.పద్మజ,కోణం శ్రీనివాస్,సిహెచ్.ప్రసన్న ఎన్.సరళ, చిలకరాజు శ్రీనివాస్, ఎ.కవిత,ఎన్.సైదులు, జె.మంజుల, ఎండి.సాదిక్, ఎం.సౌమ్య, డి.కుసుమ,పి.తిరుమల, బి.నవీన్, ఎం.హైమావతి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహితంగా నర్సంపేట: స్వచ్ఛంద సంస్థల వినతి

నర్సంపేట(ప్రజాదర్బార్)ఫిబ్రవరి 28: పట్టణంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కు డివిజన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విన్నవించారు. ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, టీ కొట్టుల్లో వినియోగిస్తున్న అతి పలుచటి ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్ల వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. వ్యాపారులకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా, పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్ది ప్రజారోగ్యాన్ని రక్షించేందుకు తగిన కార్యాచరణ చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఆర్ సేవా సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సభ్యులు వెంకటస్వామి, తంగెళ్ల రవికాంత్ పాల్గొన్నారు.

# ఆరెందలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం....

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిన సైన్స్ ప్రదర్శన...



మంథని రూరల్,ఫిబ్రవరి 28,( ప్రజా దర్బార్ ) మంథని మండలంలోని అరేంద గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు, పరికరాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరమాణు నిర్మాణం, మానవ శరీర భాగాలు, విద్యుత్ వలయం, సహజ సూచికలు, సహజ ఆమ్ల–క్షార పరీక్షలు, రక్షిత మంచినీటి సరఫరా వంటి అంశాలపై నమూనాలను తయారు చేసి వివరించారు. ప్రతి నమూనా ద్వారా శాస్త్రీయ అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరణ ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థిని ఆర్. అక్షిత మానవ శరీర భాగాలు, వాటి పేర్లు, పనితీరు, వాటికి సంక్రమించే వ్యాధులు, అవి సక్రమంగా పనిచేయకపోతే కలిగే నష్టాలపై స్పష్టంగా వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఆమె చేసిన వివరణ విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రంపై ఆసక్తిని మరింత పెంచింది. ప్రదర్శన ప్రారంభించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనించడం, ప్రశ్నించడం నేర్చుకున్నప్పుడే వారిలో శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతుందని వారు వివరించారు. శాస్త్ర విజ్ఞానం దినసరి జీవితంలో ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ సందర్భంగా సిఆర్పి మల్లన్న మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తార్కికంగా ఆలోచించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. శాస్త్రం ద్వారా సమస్యలను విశ్లేషించే నైపుణ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.సువార్త, ఏ.మమత, కే.శ్రీవాణి, పి.పద్మజ, జి.శ్రీలత, ఎండి.గియాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# కలక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి -



నాచారం, ఫిబ్రవరి 28( ప్రజాదర్బార్ ) ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ని మల్లాపూర్ గ్రామ సర్వే నెం 84 లోని గ్రామ అబాధి స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ఉప్పల్ శాశనసభ సభ్యులు బండారి లక్ష్మారెడ్డి శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చాదరి ని కలసి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం, గ్రామ అబాధి సర్వే నెం 84 లోని స్థలాలు సుమారు మూడు, నాలుగు తరాలుగా కుటంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. ఈ భూములు గ్రామ అభాది భూములే కాని 2007 లో కోనేరు రంగారావు కమిటీ, రెవిన్యూ యాక్ట్ 2007 ఆమెన్మెంట్ ప్రకారం 22–ఏ నిషేధిత జాబితాలోకి చేర్చటంతో భూములపై మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లు, ఇంటి అనుమతులు సహా ఇతర సదుపాయాలు నిలిపి వేయబడ్డాయి. ఇది కుటంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని స్థానికులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు కలసి విన్నవించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ గ్రామం, గ్రామ అబాధి, సర్వే నిం 84 లో నివాసాలు ఏర్పా టు చేసుకున్న వారి ఇంటి స్థలాలను 22–ఏ నిషేధిత జాబితా నండి తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కమిటీ సభ్యుడు పైళ్ల ప్రవీణ్ కుమార్, దుల్మిట్టా దయాకర్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, లింగాల రాజేష్ గౌడ్ పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పని ప్రదేశంలో తగ్గిన వసతులు కల్పించాలి

## ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల లింగన్న



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్): ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల లింగన్న డిమాండ్ చేశారు. తొర్రూరు మండలం మాటేడు గ్రామ పరిధిలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఉపాధి హామీ) పని ప్రదేశాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఊడుగుల లింగన్న, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు చిర్రా యాకన్న లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కార్మికులు మాట్లాడుతూ గత సంవత్సరంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండుతున్న ఎండల్లో పనిచేస్తున్నప్పటికీ పని ప్రదేశంలో కనీస వసతులు కూడా లేవని తెలిపారు. ఈ నేపథ్యంలో నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్, తాగునీరు వంటి కనీస వసతులు తక్షణమే కల్పించాలన్నారు. కార్మికులకు కట్టలు, పారలు వంటి పనిముట్లు అందించాలన్నారు. పని దూరాన్ని బట్టి బోనసులు ఇవ్వాలన్నారు. పెండింగులో ఉన్న గత సంవత్సరపు బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. వారానికి ఒకసారి వేతనాలు జమయ్యే విధంగా పారదర్శక వ్యవస్థ అమలు చేయాలన్నారు. పేరు మార్పులతో పేదల జీవితాల్లో మార్పు రాదని, పేరు మార్చడం కాదు పేదవారి బతుకులు మార్చాలన్నారు. ఉపాధి హామీ పనులను పాత విధానంలోనే బలపరచి కొనసాగించాలని స్పష్టం చేశారు. కార్మికుల చెమటకు గౌరవం ఇచ్చి సమయానికి వేతనాలు చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, బుచ్చి రాములు, చెన్నబోయిన పరశురాములు, జాటో అమ్మూరు, చిలకమ్మ, మంగమ్మ, నీలమ్మ, కమలమ్మ, రాము, వెంకటేశ్వర్లు, బుజ్జమ్మ, పద్మ, గాదే శీను, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ లో ఘనంగా టైలర్స్ డే



అల్వాల్, ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ లోతుకుంటలోని సంఘ కార్యాలయంలో శనివారం మేరు సంఘం తెలంగాణ జోన్–11 (అల్వాల్) ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ ఆవిష్కర్త ఎలియాస్ హోవే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన టైలర్లకు పెన్షన్, హెల్త్ కార్డులు, మేరు కార్పొరేషన్‌కు నిధులు, గృహ పథకాలలో ఇండ్లు, ప్రభుత్వ యూనిఫామ్ కాంట్రాక్టులు, ఆధునాతన కుట్టు మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి బాలయ్య, రామగిరి గోపాల్, కార్యదర్శులు కీర్తి గణేష్, రాపర్తి కరుణాకర్, రామగిరి బిక్షపతి, రాచర్ల వినోద్, మలుగూరి శ్రీనివాస్, పోల్కం రంగారావు, సోమ కొండయ్య, రామగిరి ప్రభాకర్, మునిగాల కృష్ణ, తాళ్ల యాదగిరి, ఓంకార్, రామగిరి దశరథ్, ఓదెల శంకర్, రామగిరి శ్రీనివాస్, కీర్తి రామచందర్, మాడిశెట్టి సాయి తేజ, కొట్టూరు మనోహర్ పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవానికి రూ.25,000

## విరాళం అందజేత:వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్ధిపేట ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్) :సిద్దిపేట పట్టణంలోని స్థానిక మార్కండేయ దేవాలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ధ్వజస్థంభ ప్రతిష్ఠ వంటి మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.25,000/- విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. శ్రీ మార్కండేయ స్వామివారి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు యువతలో మంచి సంస్కారాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# ఏం తమ్మీ... బిల్లు 25 వేలే నా..!

## కిరికిరి భూముల కిలాడీలు ఇంకెందరో..?

### - కొత్తూరు మండలంలో అలజడి-వెలుగులోకి మరికొన్ని రానున్నాయా..?





కొత్తూరు,ఫిబ్రవరి28 (ప్రజా దర్బార్): ఏం తమ్మీ రాత్రి బిల్లు ఎంత... 25 వేలు అన్నా... ఛీ.. ఛీ.. నా ఇజ్జత్ తీస్తున్నారు తమ్మీ... కనీసం 30 వేలు అన్న కావాలి... అంటు పెద్ద.. పెద్ద బిల్డప్ లు..పెద్ద.. పెద్ద. కార్లు.. తెల్ల బట్టలు.. మెరిసే బూట్లు... చేతి వేళ్లకు మిరుమిట్లు గొలిపే ఆభరణాలు.! కనులకు నల్లటి అద్దాలు కారు దిగంగానే మంది మారుబలం ఇది రియల్ వ్యాపారుల హంగు ఆర్భాటం. కానీ ఇది అంతా రావడానికి వారిలో కొంత మంది ఏ ఘనకార్యాలు చేశారో తెలుస్తే, నోరు వెల్లబెట్టాల్సిందే..! పద్యానికి కాదేది అనర్థం అన్నట్లుగా, కొంతమంది రియల్ వ్యాపారులకు అది ఏ భూమి అనేదీ కానరాదు. కాసులే ముఖ్యం. అంటూ రియల్ దందా కు కొత్త భాష్యం చెప్తూ అక్రమ వ్యాపారానికి బరితెగిస్తున్నారు. వీరి ఆగడాలకు బ్రేక్ వేసేందుకు గాను కొందరు సమయం కోసం ఎదురు చూస్తున్నారు.అరేయ్ మనము ఏమైనా కాస్త తప్పులు చేశామా.? చూడండి రా అంటూ వారిలో వారు అంతర్ మదనం పడుతున్నారు. వివరాల్లోకి వెళితే కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మండలంలో గజానికి 20 వేల నుంచి 30 వేల వరకు పలుకుతుండడంతో మరుగున పడ్డ భూములపై రియల్ వ్యాపారుల దృష్టిపడింది. ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా రెవెన్యూ చట్టాలలోని లోసుగులను తీసుకొని కొందరి వ్యక్తుల అండదండలతో సహాయ సహకారాలు సూచనలు పాటిస్తూ అమాయక జనాలను బురిడీ కొట్టించిన భూకిరికిరి కిలాడీలు లేకపోలేరు.ప్రస్తుతం కొన్ని ఘటనలు వెలుగు లోకి రావడంతో నెక్స్ట్ మనమేనా.. మనవి బయటకు వస్తాయా అన్న ఆలోచనలో పడ్డారు. ఉట్టికి ఎగరలేనమ్మ ఆశానికి నిచ్చేన వేసినట్లు ఏమిలేని వాడు కోట్లు పలికే భూమికి రాత్రికి రాత్రే పట్టేదారు ఎలా అవుతున్నాడు. దీని వెనకాల బడా బాబుల మంత్రదండం ఏమైనా ఉంటుందా.! ఇలా మండల పరిసర ప్రాంతాలలో భూములపై మస్కా చేసి అమాయకులను మోసం చేసే కోట్లు దండుకున్న వారిలో రైలు పరిగెత్తుతున్నాయి. ఈ కిలాడీలు చేసే నాటక ప్రదర్శన అంత యింత కాదు. తక్కువ రేటు గల భూములను కొనుగులు చేస్తారు. ఎవరినో ఒక బకరాను పట్టుకుంటారు. వీరు కొనుగోలు చేసిన భూమిని చూపకుండా వేరే భూమిని చూపించి తక్కువ రేటు చెబుతారు. వీరి మాటల చాతుర్యానికి కొనుగోలు కు వచ్చిన వ్యక్తి నమ్మి ఈ వ్యక్తుల చేతులలో లక్షలు పెడతాడు. ఇక అసలు కథ షూరు... చూపించిన భూమి ఒక దగ్గర రిజిస్ట్రేషన్ చేసే భూమి ఒక దగ్గర ఇలా వ్యక్తులను మోసం చేస్తూ తమ పబ్బాలు గడుపుతున్నారు. అసలే కొత్తూరు మండలం రాష్ట్ర రాజధానికి అతి దగ్గర లో ఉండడంతో యిక్కడ భూములు ఎకరాకు కోట్లు పలుకుతుంది. యిదే ఆదనుగా భావించిన జగత్ కిలాడీలు కొత్త, కొత్త తరహాలో ప్రజలను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటికే కొందరు వ్యక్తులు కొనుగోలు చేసిన ప్లాట్లు డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన దాఖలాలు లేకపోలేదు.ఏదేమైనప్పటికీ జగత్ కిలాడీలకు చెక్ పెట్టె సమయం ఆసన్నమైందని మండలంలో చర్చ బలంగా కొనసాగుతుంది.

## విజ్ఞానాన్ని ఆభరణంగా మలుచుకోవాలి

# శ్రీ అక్షర లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారి కోటే సుభాష్



ముధోల్, ఫిబ్రవరి 28(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు జారి కోట సుభాష్ మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్ ' ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల్ బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, అకాడమిక్ ఇంచార్జ్ మధు షిండే, ఉపాధ్యాయులు మహేందర్, సంతోష్, మహేందర్, ఉపాధ్యాయునిలు స్రవంతి, శివచరణ, ఫర్హాద్ బేగం, వినీల, పూజ, మమత, అస్మ, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

## - రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన సదస్సు






జగిత్యాల, ఫిబ్రవరి28,రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ప్రస్తుత రోజుల్లో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది చనిపోవడం జరుగుతుందని ఈ రోడ్డు ప్రమాదాలు, వాటి వల్ల జరిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా "డిఫెన్సివ్ డ్రైవింగ్" సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా,సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని అన్నారు.

దేశ అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగం

# కీలక పాత్ర పోషిస్తుంది

## పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు

నాగారం ప్రజాదర్బార్: (ఫిబ్రవరి 28)దేశ అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని పసునూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు అన్నారు.మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ సి వి రామన్ అనే శాస్త్రవేత్త 28 ఫిబ్రవరి1928లో 'రామన్ ప్రభావం' (రామన్ ఎఫెక్ట్)ను ఆవిష్కరించినందుకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు.ఈ ఆవిష్కరణకు గాను ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది అని పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ఉద్దేశ్యం విద్యార్థులు,యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించడం, పరిశోధనల పట్ల ఆసక్తి పెంచడం అని తెలియచేశారు.అదేవిధంగ ఆరోగ్యం, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధనలు, సమాచార సాంకేతికత వంటి రంగాల్లో భారతదేశం విశేష పురోగతి సాధించిందని అన్నారు. శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థులు, యువత కొత్త ఆవిష్కరణలకు ముందడుగు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్




ప్రదర్శనలు సదస్సులు ఉపన్యాసాలు వ్యాసరచనలు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బాలరాజు కృష్ణ విజయలక్ష్మి సుమారాణి లింగయ్య, ఉపాధ్యాయులు లింగరాజు రవి సోమసుందర్ హసీనా నాగరాజు వీరన్న అశోక్ పిడి మహేష్ కలింగయ్య మహేష్ నరేష్ వెంకన్న శ్రావణ్ వెంకటరమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి




వరంగల్ ప్రజాదర్బార్ ఫిబ్రవరి28 కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ , మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల) నర్సంపేటలో శనివారం స్ఫూర్తి కార్యక్రమం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించి మాట్లాడినారు. ముందుగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకుంటున్నా అందరికీ అభినందనలు తెలిపినారు శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధిని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించినారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారీ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ప్రభావితమైన వ్యక్తుల నుండి ఇతిహాసాల నుండి స్ఫూర్తి పొంది వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని తెలిపినారు. ఈ వయసులో లక్ష్యాలను నిర్దేశించుకుని వారి కుటుంబ ,దేశ బాధ్యతలలో పాల్పంచుకోవాలని కోరినారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తేలుసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. కార్యక్రమానంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వచ్చిన గౌరవ అతిథులకు ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు , సిసి నాగరాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొ.డి.కరుణాసాగర్‌కు సర్ సి.వి.రామన్ ఎక్సలెన్స్ అవార్డు-26 ప్రధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్) : విజ్ఞానమే నా మతం, జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సి.వి.రామన్ అని, ఓయూ మాజీ రిజిస్ట్రర్, భౌతిక శాస్త్ర సీనియర్ ప్రొ.వై.సీ.వేణుధర్ అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి, ఓయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రం నుంచి భౌతిక శాస్త్రంలో ఒక్కరికి ఇచ్చే సర్ సి.వి.రామన్ ఎక్సలెంట్ అవార్డు-26ను గత 35 ఏళ్లుగా భౌతిక శాస్త్ర రంగంలో అపారమైన సేవలు అందించి ఎన్నో ప్రశంసలను అందుకుని యూనివర్సిటీలో సీనియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ప్రిన్సిపాల్ గా సేవలందిస్తున్న ప్రొ.డి.కరుణాసాగర్ కు అందజేశామని తెలిపారు. తెలంగాణ జోనల్ కో-ఆర్డినేటర్ ఆఫ్ సైన్స్ ప్రొ.బి.ఎన్.రెడ్డి, కేయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఆర్.సాయన్న,




ఓయూ మాజీ ఫిజిక్స్ అధిపతి ప్రొ.జె.శివకుమార్, ప్రొ.పి.రమ, ఓయూ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ డా.మహమ్మద్ అలీ, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ అక్తర్ షరీఫ్, ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొ.డా.సాధన తదితరులు పాల్గొని ప్రొ.కరుణాసాగర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టీసీసీ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థలను పడేస్తే కఠిన చర్యలు

నాచారం, ఫిబ్రవరి 28 ( ప్రజాదర్బార్ )చాలామంది వాహనదారులు జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ లోని పలు ప్రాంతాల్లో కన్స్ట్రక్షన్ అండ్ డిమాల్షన్ వేస్ట్ రోడ్ల పక్కన మరియు ఖాళీ స్థలాల్లో పడవేసి నగరాన్ని పారిశుద్ధ్యం మరియు ప్రజారోగ్యానికి భంగం వాటిల్లో చేయుచున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి ఆధ్వర్యంలో శనివారం శానిటేషన్ బృందం పలు కాలనీలు పర్యవేక్షిస్తున్న సందర్భంలో శ్రీనగర్ కాలనీ వంపుగూడ డివిజన్ ప్రాంతంలో బల్క్ చెత్తను బహిరంగంగా పడవేయడానికి తరలిస్తున్న ు+ 17 ు 2230 ట్రాక్టర్ను పట్టుకొని కాప్రా సర్కిల్ ఆఫీస్ కస్టడీలో ఉంచుకొని యజమాని మల్లేష్ కు రూ. 10,000వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది . కావున నిర్మాణ వ్యర్థాలను అనగా కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వేస్ట్ ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పడేసే వారికి జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం, మొదటిసారి 25,000 రెండవసారి 50,000 మూడవసారి లక్ష రూపాయలు పెనాల్టీ విధించబడునని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. కావున నిర్మాణాలు చేపడుతున్న యజమానులకు తెలియజేయునది ఏమనగా మీ యొక్క కన్స్ట్రక్షన్ అండ్ డెమోలిషియన్ వేస్ట్ నిబంధనల ప్రకారం వ్యర్థాలను జిహెచ్ఎంసి నిర్ణయించిన సోమ శ్రీనివాస్ రెడ్డి అండ్ కన్స్ట్రక్షన్స్ ఏజెన్సీవారి ఫోన్ నెంబర్లు 18002030033 మరియు




వాట్సాప్ 7330000203 నంబర్లకు కాల్ చేసి ప్రతి మెట్రిక్ టన్ను 503 రూపాయలు చొప్పున అనగా ట్రాక్టర్ ఒక్కంటికి 2014 రూపాయలు చెల్లించి రసీదు పొంది మీయొక్క వ్యర్థాలను తొలగించుకోవలసిందిగా తెలియజేస్తున్నాము ఇట్టి వ్యర్థాలను ఏజెన్సీ వారు సక్రమమైన పద్ధతిలో నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వేసి అట్టి వ్యర్థాల ద్వారా రీ యూస్ విధానంలో ఇసుకను టైల్స్ మొదలగు వాటిని తయారు చేసి తిరిగి వినియోగిస్తారు. అందుకు ఇంటి యజమానులు మరియు వాహన యజమానులు సహకరించవలసిందిగా మన నగరాన్ని క్లీన్ సిటీగా మార్చడానికి మీ వంతు బాధ్యత గా ఉండాలని సూచించారు.

# కష్టనికి దక్కేనా కో ఆప్షన్..?

## పరకాల కో ఆప్షన్ కోసం కార్యకర్తల ఎదురుచూపు....?

### - నాలుగు కో ఆప్షన్ సభ్యులలో రెండు మైనారిటీలకు, ఎస్సీలకు ఒకటి,బీసీలకు ఒకటి.- చర్చనియాంశంగా మారిన మైనారిటీ కోఆప్షన్

పరకాల ప్రజాదర్బార్,ఫిబ్రవరి 28: పరకాల మున్సిపాలిటీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తల చూపు ప్రస్తుతం పరకాల కో ఆప్షన్ సభ్యుల ఎంపిక పై పడింది. కష్టపడ్డ కార్యకర్తలకే కాంగ్రెస్ పార్టీ కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా కొందరు అంగ ఆర్థిక బలంతో కో ఆప్షన్ సభ్యులుగా ఎలాగైనా ఎన్నిక కావాలని ఎమ్మెల్యే చుట్టూ, వారికి అండగా ఉన్న నాయకులను ప్రసన్నం చేసుకొనే పనిలో నిమగ్నం అయి ఉండడం ప్రస్తుతం చర్చనీయాశంగా మారింది. కష్టపడ్డామని కొందరు ఆర్థికంగా, అంగ బలంతో పార్టీ నాయకత్వానికి అండగా ఉంటామని హామీలు గుప్పిస్తుండడంతో పరకాల మున్సిపాలిటీ కో ఆప్షన్ ఆశావాహుల్లో హడాహుడి తారాస్థాయికి చేరిందని చెప్పచ్చు. నాలుగు స్థానాలు ఉన్న పరకాల కో ఆప్షన్ సభ్యులకు గాను రెండు మైనారిటీలకు, ఎస్సీ, బీసీలకు ఒకటి చొప్పున కేటాయించారు. మైనారిటీ సీట్లలో ఒకటి మహిళకు ఉండగా ఒకటి జనరల్ గా నిర్ణయించబడింది. ఆ సీట్లలో పాగా వేయాలని నాకంటే నాకని మైనార్టీ ఆశావాహులు ఉవ్విళ్లూరుతున్నారు.మైనార్టీ రెండు సీట్లకు గాను ఆరుగురు పోటీలో ఉన్నారు.ఎస్సీ కోటా కింద సిపిఐ నాయకుడికీ ఇస్తానని కౌన్సిలర్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట ఇచ్చారు. మైనారిటీ నాయకులను ఓటు బ్యాంకుకు మాత్రమే వాడుకుంటారు కానీ ఎలాంటి సీటు కానీ బాధ్యతలు అప్పగించడంలో నాయకులు వెనుకంజ వేస్తారని పరకాల మైనారిటీ కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొన్న జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపాదికన రెండు కౌన్సిలర్ సీట్లు మైనార్టీలకు రావాల్సింది కానీ ఒక్క సీటు కూడా ఇవ్వకుండా నిరాశకు గురిచేసిన కాంగ్రెస్. ఐదో వార్డులో కౌన్సిలర్ సీటు కోసం చివరి క్షణాల వరకు పోరాడి ఓడిపోయారు. డబ్బులు ఉంటేనే రాజకీయాలు చేయాలా డబ్బులు లేకుంటే రాజకీయాలకు పనికిరాలేమా....అంటూ బాధను వ్యక్తం చేస్తున్న మైనారిటీలు.డబ్బును చూసి, ధన బలం, అంగ బలం, అర్థ బలం, చూసి కౌన్సిలర్ సీట్లు



అప్పగించినట్టు కో ఆప్షన్స్ సీట్లు కూడా అలాగే అప్పగిస్తారా లేదా కష్టపడ్డ వారికి దక్కుతాయా.....? ముందు నుంచి జెండా మోసిన వాళ్ళకి దక్కుతుందా....? అనే ఆలోచనల్లో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మునిగిపోయారు. 350 కి పైగా మైనార్టీ ఓట్లు ఉన్న 19వ వార్డు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం శాయ శక్తులు ఉన్నంతవరకు కుటుంబంతో సహా అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు తిరిగి గెలిపించామంటూ మాకు కో ఆప్షన్ కావాలని బహిరంగనే కొందరు ఆశావాహులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచడం విశేషం. ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నాయకత్వం ఎవరికీ సీటు కేటాయించిన వారి గెలుపు కోసం కష్టపడుతూనే ఉన్నామని ప్రతిసారి మండి చేయి చూపించిన పార్టీని వీడు లేదని ఇప్పుడైనా తమకు అవకాశం కేటాయిస్తారని కష్టపడ్డ మైనార్టీ కార్యకర్తలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఓ ముగ్గురు మైనారిటీ ప్రముఖ నాయకులు ధన బలంతో అంగ బలంతో బడా నాయకులతో పైరవీలతో ఎమ్మెల్యే వద్దకు కాళ్ల బేరాలకు పోయి దొడ్డి దారిన వెళ్ళే దిగజారిన నాయకులు కూడా లేకపోలేదు. మరి ఎమ్మెల్యే వీళ్లను కాదు అని సామాన్యులకు,కష్టపడ్డ వ్యక్తికి సీటు అప్పగిస్తారా లేదా అనేది అభ్యర్థుల ప్రకటన అనంతరమే తెలిసి వస్తుంది..

# నలంద హై స్కూల్లో వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



జగిత్యాల, ఫిబ్రవరి28,(ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణములోని వాణినగర్ లో గల నలంద హై స్కూల్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తన మేధాశక్తితో కొత్త కొత్త ప్రయోగాలు చేసి సమాజానికి ఉపయోగపడే పరికరాలను తయారుచేసి అందరినిఅబ్బురపరచారు. పాఠశాలలో నేర్చుకున్న వాటినిప్రయోగాత్మకంగా నిరూపించి వారి విజ్ఞానాన్ని చాటిచెప్పారు. దాదాపు 200 ప్రయోగాలను విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రదర్శించారు. వీటిలో రోబోటిక్, హైడ్రాలిక్ లిఫ్ట్, రాకెట్ లాంచర్, నైట్ టైం హెల్ప్ ఫుల్ సైకిల్, సహజ అవయవాల భద్రత , లైట్స్, లేజర్ సెక్యూరిటీ సిస్టం, తెలియజేయడం వంటి అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నలంద




స్కూల్ ప్రిన్సిపాల్ ప్రయోగాలను పర్యవేక్షించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు అభివృద్ధికి పాటుపడాలి




భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 28. భూపాలపల్లి పట్టణంలోని వినాయక కాలనీ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ పాటుపడాలని ఆ కాలనీవాసులు పేర్కొన్నారు. వినాయక కాలనీ వాసులు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరంకాలనీ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ మాటలు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా కాలనీ అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.ఆ తర్వాత మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మరియు 9వ వార్డు కౌన్సిలర్ అప్పం కిషన్న కలిసి శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భూపాలపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే చైర్మన్, వైస్ చైర్మన్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామల లక్ష్మారెడ్డి, సాదు సదానంద, కసిగంటి భద్రయ్య, రత్నం రోషిరెడ్డి, గార్లపాటి రామ్ రెడ్డి, వావిలాల హరీష్, పసునూటి సుమన్, గోపతి రాజు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మేరు కులస్తులు:అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ఫిబ్రవరి 28: ప్రజాధర్ ప్రతినిధి: సనాతన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు మేరు కులస్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారని వారు కుట్టే కుట్టు మిషన్లకు పూజ చేయనిదే బట్టలు కూడా కుట్టరని ఎమ్మెల్యే అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అది వారికి ఉన్న హిందూ సంస్కృతి యొక్క గొప్పదనం గౌరవం అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐక్యతకు మారుపేరు మేరు కులస్తులు అని అన్నారు. వారంతా ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంతో వారికి రావాల్సిన ఫలాలను పోరాడి మరి దక్కించుకుంటారని పేర్కొన్నారు. టైలర్స్ డేకు తనకు ఎనలేని సంబంధం ఉందని, ప్రతి టైలర్స్ డే రోజున మేరు కులస్తులు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా టైలర్స్ బట్టలు కుడితేనే మాలాంటి రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు ధరిస్తారని ఆయన అన్నారు. ప్రతివారు కూడా రెడీమేడ్ దుస్తులకు దూరంగా ఉండి దర్జీలు కష్టపడి కుట్టే బట్టలను ధరించాలన్నారు. ఈ సందర్భంగా మేరు కులస్తులలో అత్యంత పేదవారు గా ఉన్న టైలర్స్ కు ఎమ్మెల్యే గారు తమ ట్రస్ట్ ద్వారా పది కుట్టు మిషన్లు



ఉచితంగా అందజేశారు. దీంతో మేరు కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారిని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మేరు కుల సంఘం అధ్యక్షులు హన్మంతరావు మరియు కార్యవర్గం సభ్యులు. బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ, చింతకాయల రాజేందర్,బెల్లల్ శశాంక్ , బీజేపీ నాయకులు పందు బంటు ప్రవీణ్, మురళి, పవన్ ముండా, శివ, పంచారెడ్డి సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### -ఆకట్టుకున్న విద్యార్థుల ఆవిష్కరణలు





**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 28:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ఫేర్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిపారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు నమూనాలు,ప్రాజెక్టులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద స్థాయిలో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి స్పష్టంగా,ఆత్మవిశ్వాసంతో వివరించడం చాలా సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా తత్వం పెరుగుతుందని తెలిపారు. అనంతరం డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ...తమ గ్రామంలో నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్ ఇప్పటివరకు ఏ ప్రైవేట్ పాఠశాలలో కూడా ఈ స్థాయిలో జరగలేదని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకొని తమ పిల్లలను ఇక్కడే చదివించాలని ఆయన సూచించారు. అయితే ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించడానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయం ప్రస్తావిస్తూ త్వరలోనే ఆ కొరతను తీర్చేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఎటువంటి సహాయం కావాలన్నా ముందుండి సహకరిస్తామని వారి విద్యాభివృద్ధికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిభింబించిన ఈ సైన్స్ ఫేర్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజ్,ఎస్.కె గాలిబి యాకుబ్,ఎస్.కె హైమద్,వరిగంటి మానస నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా 100 రోజులు వనపర్తిలో “హెల్త్ మిషన్-100



**వనపర్తి 28 ఫిబ్రవరి ( ప్రజా దర్బార్ )** వనపర్తి జిల్లాలలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా మార్చి 2 నుండి జూన్ 9, 2026 వరకు 100 రోజుల పాటు “హెల్త్ మిషన్-100” పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి ప్రకటించారు. వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో =దీూఖ (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) బృందాలతో సమీక్షా సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ?ఈ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా, 6 నుండి 18 ఏళ్ల లోపు విద్యార్థులకు పోషకాహార లోపాలు, కంటి చూపు సమస్యలు మరియు ఎదుగుదల లోపాలపై ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహిస్తారు. రక్తహీనత నివారణ కోసం ప్రతి విద్యార్థికి హీమోగ్లోబిన్ (ఎదీ) పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ (×ఖీూ) సప్లిమెంట్స్ పంపిణీ చేస్తారు. దీనితో పాటు, విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు 14416 టోల్-ఫ్రీ నంబర్‌తో కూడిన టెలి-మానస్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు రుతుక్రమ పరిశుభ్రత, యోగా మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ నిచ్చే జూ= విధానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ?ఆరోగ్య శాఖ విజన్-2047 విధానానికి అనుగుణంగా ఈ 100 రోజుల ప్రచారాన్ని నాలుగు ప్రధాన దశల్లో చేపట్టనున్నారు. ?మొదటి 30 రోజుల్లో (దశ 1): మాతృ, శిశు, కిశోర మరియు వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి సారిస్తారు. తదుపరి 31 నుండి 45 రోజుల్లో (దశ 2): క్యాన్సర్ సంరక్షణ మరియు ఇతర అంటువ్యాధులు కాని వ్యాధుల (చీజణ) నివారణపై చర్యలు తీసుకుంటారు. 46 నుండి 75 రోజుల్లో (దశ 3): అంటువ్యాధుల నియంత్రణ మరియు ప్రజా ఆరోగ్య సన్నద్ధతను పటిష్టం చేస్తారు. చివరి 76 నుండి 100 రోజుల్లో (దశ 4): ప్రజల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన ఆరోగ్య సేవలను (జబర్‌శీఎఱఓవస ఎమ్మశ్రీప్ట్రఝతీవ) అందిస్తారు. జిల్లాలోని ప్రతి విద్యార్థికి మరియు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత. అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ 100 రోజుల లక్ష్యాలను విజయవంతం చేయాలి” అని డాక్టర్ సాయినాథ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ?ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ, డిప్యూటీ ణవీసూ డాక్టర్ శ్రీనివాసులు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం వీరాయిపల్లి

### - కులం పేరుతో దూషించిన, చేయి చేసుకున్న నేరమే?



**పెద్దమందడి 28 ఫిబ్రవరి ( ప్రజా దర్బార్ )** పెద్దమందడి మండల పరిధిలోని వీరాయపల్లి గ్రామంలో శనివారం నాడు గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశానికి మండల తాసిల్దార్ పాండు , సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులు వెంకట్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుత కాలంలో కులం పేరుతో దూషించిన, చేయి చేసుకున్న, హింసించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. షెడ్యూల్ కులాలు వెనకబడ్డ కులాలు, మైనార్టీలు రాజ్యాంగంలో వారికి అనుకూలమైన కేటగిరీలతోపాటు అభివృద్ధి కోసం వాటిని ఉపయోగించుకోవాలి కాని తెలియక వాటిని అడ్డం పెట్టుకొని కొంతమంది ప్రేరేపించే విధానం మానుకోవాలి ఈ చట్టం మనందరికీ ఇచ్చిన వరం ఇది ఆయుధంగా భావించి సక్రమమైన మార్గంలో ఆయుధాన్ని ఉపయోగించాలని వారు పేర్కొన్నారు. చాలాసార్లు యాక్ట్ పై కేసులు పెట్టి నిలువ లేకపోవడంతో యాక్ట్ లో సవరణలు చేశారని గుర్తు చేశారు. ఎస్సై మాట్లాడుతూ మీకు ఆపద కాలంలో ఆదుకునే దేవాలయం ఒక పోలీస్ స్టేషన్ అని చెప్పారు. మీ అవసరాలకు మాతో సమస్య పరిష్కారం కోసం మా స్టేషన్ ను ఉపయోగించుకోవాలని ముఖ్యంగా గ్రామస్థాయిలో విద్యావ్యవస్థను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. విద్యతో ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్న వారిని వారు గుర్తు చేశారు. తాసిల్దార్ గారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని ఇచ్చిన పెద్ద మేధావి పితామహుడు అని కొనియాడారు. మన ప్రాంతంలో చాలావరకు విద్యావంతులు, మంచి మనసున్న వారు మన ప్రాంతంలో ఉన్నందుకు ఎక్కువ కేసులు కావటం లేదని అదేవిధంగా వీరాయి పల్లి గ్రామంలో కూడా ప్రజలు మంచి కోరుకుంటున్నారని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ సి వెంకటయ్య మాట్లాడుతూ నేటి వరకు మా గ్రామంలో అందరం ఒక కుటుంబంలో పెరుగుతున్నం అనే భావనతో ఉన్నామని పండుగలు, మరియు ఊరేగింపులు మతసామరస్యాలకు అతీతంగా ఉంటామని ప్రభుత్వ పథకాలను ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీలకు కూడా త్వరగా అందే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, జిపిఓ, గ్రామ కార్యదర్శి వెంకటేష్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ఆదేశాల మేరకు

### - 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం




**తుర్కయంజాల్ ఫిబ్రవరి 28( ప్రజా దర్బార్ )** ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమం ద్వారా ఆస్తి పన్ను సంబంధిత సమస్యలు ఫిర్యాదులు 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో ప్రతి ఆదివారం శంషాబాద్ జోనల్లోనే డిప్యూటీ కమిషనర్ల కార్యాలయాల సర్కిల్ ఆఫీసులలో పరిష్కరించబడతాయని తెలియజేశారు. తేదీలు 01-03-2026, 08-03-2026,15-03-2026,22-03-2026,29-03-2026, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు, సంబంధిత డిప్యూటీ కమిషనర్ల కార్యాలయాల్లో సర్కిల్ ఆఫీసులు)సర్కిల్ 15: ఆదిభట్ల సర్కిల్ 16: బడంగ్ పేట సర్కిల్ 17: జలపల్లి సర్కిల్ 18: శంషాబాద్ ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం రివిజన్ పిటిషన్లు, ఆస్తి పన్ను అంచనా సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా రియల్ టైం గ్రాస్ సెటిల్మెంట్ ద్వారా చెల్లించిన మొత్తాల నమోదు ఆన్లైన్ బకాయిల సవరణ కోర్టు కేసుల పరిష్కారం ఐజిఆర్ఎస్ సంబంధిత సమస్యలు సెల్ఫ్ అసెస్మెంట్ విషయాలు ఇతర ఆస్తిపన్ను సంబంధిత అంశాలు శంషాబాద్ జోనల్ పరిధిలోని ఇంటి యజమానులు, వాణిజ్య దుకాణ యజమానులు ఈ అవకాశం ఉపయోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, మార్చి 31 లోపు ఇంటి పన్నులు వాణిజ్య పనులు చెల్లించుకోవాలి తెలియజేశారు.

# ప్రతి విద్యార్థి నైపుణ్యతను వెలికి తీయడమే సైన్స్

### - చిన్నారులు ప్రదర్శించిన ప్రతిభను సర్పంచులు సంతోషించారు





**పెద్దమందడి 28 ఫిబ్రవరి ( ప్రజా దర్బార్ )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దిగట్ల మోజర్ల నందు శనివారం నాడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సంబరాలు మద్దిగట్ల రాములు యాదవ్, మోజర్ల సర్పంచు చంద్రశేఖర్ ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ముందుగా భారతదేశము గర్వించదగ్గ శాస్త్రవేత్త అయినటువంటి చంద్రశేఖర వెంకట రామన్ కి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాద్ రావు, పూజా కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైజ్ఞానిక మేళాలో డైనమో ద్వారా ఏసీ,డిసి కరెంటు వివరణ, మానవ అస్తిపంజరం దాని భాగాలు, జంతువుల మరియు మొక్కల కణజాలాల వివరాలు, బాడీ మాస్ ఇండెక్స్, గ్లోబ్ ద్వారా ప్రపంచ పరిచయము, హృదయం యొక్క అంతర్నిర్మాణము, నాడీ వ్యవస్థ, పేపర్ కప్పులో టీ తయారు చేయడం, జల విద్యుత్ ప్రాజెక్టులు, అగ్నిపర్వతం ఏ విధంగా లావాను బయటికి పంపిస్తుంది వివరణ, ఎలక్ట్రిక్ జనరేటర్, మండడానికి ఆక్సిజన్ ఏ విధంగా ఉపయోగపడుతుంది, పేపర్ క్రమటోగ్రఫీ, మానవ అంతర్ నిర్మాణం, పుష్పము దాని భాగాలు, పెరిస్కోప్, ధర్మ మీటర్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏ విధంగా పనిచేస్తాయి, వర్షపు నీరుని శుభ్రపరచడం, జల చక్రం, పర్యావరణ వ్యవస్థ, కిరణజన్య సంయోగ క్రియ సంబంధించిన ప్రయోగం, విసర్జన ప్రక్రియ, రాత్రి పగలు ఏ విధంగా ఏర్పడతాయో తెలపడం, కాలింగ్ బెల్, పుటాకార కుంభాకార దర్పణాల ద్వారా ఏ విధంగా కలిగే ప్రయోజనాలు, గ్లోబల్ వార్మింగ్, మైక్రోస్కోప్ ద్వారా ఉల్లిగడ్డ అంతర్ నిర్మాణము. తదితర ప్రయోగాలను ఆద్యంతము పరిశీలించిరు ఇరు గ్రామాలసర్పంచ్ లు సంతృప్తి వ్యక్తం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాద్ రావు, ఉపాధ్యాయులు డి రణదీవ్, పి వెంకటస్వామి, గద్వాల కృష్ణయ్య, వాణి ప్రభ, మధుసూదన్ ఎన్ వెంకటస్వామి,ఏ వెంకటస్వామి, శ్రీనివాసులు, ఏ భగవంతు, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి - కలెక్టర్






**నల్లగొండ ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)** కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని,అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35శాతం మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు,ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65శాతం మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్య సేవలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని,భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తు లో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్ ):** పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శనివారం రోజు సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల తెలిపారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి ,దేశానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలనీ,అనేక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా నూతన ఆవిష్కరణలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లా ప్రతిభను చాటాలన్నారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి వాటి ఉపయోగం అనే అంశంపై సెమినార్ నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, భారతి, భాగ్యశ్రీ, ఉజ్వల, ఆత్మారాం, గంగభవాని, సమ్మయ్య, సంతోష్, లక్ష్మి, నాగరాణి, విజయ్, మౌనిక తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణి - పేదల ముఖాలలో ఆనందం



**రామారెడ్డి మండలం, ఫిబ్రవరి 28:** రామారెడ్డి గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు రైతు వేదికలో పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. మొత్తం 21 చెక్కులను పంపిణీ చేశారు. వీటిలో 20 చెక్కులు కల్యాణలక్ష్మి పథకం కింద, ఒక చెక్కు షదీ ముబారక్ పథకం కింద అందజేశా రని రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్ర మం రామారెడ్డి మండల కేంద్రంలో గ్రామస్థుల మధ్య ఆసక్తికరంగా జరిగింది. అనంతరం ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల పిల్లల వివా హాలకు ఈ పథకాలు గణనీయమైన సహాయం అందుతున్నాయని అన్నారు. కల్యాణలక్ష్మి, షదీ ముబారక్‌తో పాటు వెడ్డింగ్ గిఫ్ట్ పథకాల ద్వారా అమ్మాయిల విద్యార్థి జీవితాలు మెరుగుపడుతు న్నాయని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు విస్తరించాలని కోరారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు ల్యాగల ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందుతున్న తరుణంలో స్థానికు లు సంతోషం వ్యక్తం చేశారు. రామారెడ్డి మండలంలో ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ అభివృద్ధికి మార్గ దర్శకాలుగా మారాయని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సభ్యులు, రైతు వేదిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గర్భిణికి పునర్జన్మ.. చిన్నారికి ప్రాణభిక్ష!

## - యశోద వైద్యుల అద్భుతం అరుదైన గుండె జబ్బు ఉన్న మహిళకు సురక్షిత ప్రసవం

**ప్రజాదర్బార్,కరీంనగర్** జన్యుపరమైన గుండె జబ్బు, తీవ్రమైన పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక మహిళకు హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద హాస్పిటల్ వైద్యులు సురక్షితంగా పురుడు పోశారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సత్యప్రియ సాహూ,గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాన్ని మాట్లాడుతూ కరీంనగర్‌కు చెందిన 21 ఏళ్ల గర్భిణి తీవ్రమైన పల్మనరీ ఆర్టీరియల్ హైపర్‌టెన్షన్ (పీఏహెచ్), రైట్ వెంట్రిక్యులర్ డిస్ఫంక్షన్‌తో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు.. గతంలో ఆమెకు వీఎస్‌డీ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యం ఉండటంతో, గర్భధారణ సమయంలో కుడి గుండె వైఫల్యం చెంది ప్రాణాపాయం కలిగే ముప్పు పొంచి ఉందన్నారు.తమ వైద్య నిపుణుల బృందం అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించి, 29 వారాల సమయంలోనే అత్యవసర సిజేరియన్ (ఎల్ఎస్‌సీఎస్) నిర్వహించినట్లు పేర్కొన్నారు.. కేవలం 1.1 కిలోల బరువుతో జన్మించిన ఆడ శిశువుకు శ్వాసకోశ ఇబ్బందులు (ఆర్డీఎస్), సెప్సిస్ వంటి సమస్యలు తలెత్తాయి. వెంటనే చిన్నారిని అధునాతన ఎన్ఐసీయూలో ఉంచి 'ఇన్సూర్' పద్ధతిలో చికిత్స అందించామన్నారు.శిశువు గుండెలో ఉ




న్న రంధ్రాన్ని (పీడీఏ) డివైస్ క్లోజర్ ద్వారా విజయవంతంగా మూసివేసినట్లుతెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగా కోలుకోవడంతో వారిని డిశ్చార్జ్ చేసినట్లు చేప్పారు తీవ్రమైన గుండె జబ్బు ఉన్న మహిళల్లో ప్రసవం అత్యంత క్లిష్టమైనదని, మల్టీడిసిప్లినరీ వైద్య బృంద సమన్వయంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. హై-రిస్క్ కేసులను ఎదుర్కోవడంలో యశోద ఆసుపత్రిలోని అత్యాధునిక వసతులు కీలక పాత్ర పోషించాయని వివరించారు.ఈ సమావేశం లో యూనిట్ హెడ్ కె. శ్రీనివాస రెడ్డి, ఏవీపీ శ్రీనివాస్ చిదుర తదితరులు పాల్గొన్నారు.

# మోషంపూర్‌లో పౌర హక్కుల అవగాహన సదస్సు

## - తాసిల్దార్ ఉమాలత ప్రజలకు కీలక సూచనలు!

**రామారెడ్డి, 28 ఫిబ్రవరి,( ప్రజాదర్బార్ )** :రామారెడ్డి మండలం, మోషంపూర్ గ్రామంలో పౌర హక్కుల గురించి మండల రెవెన్యూ శాఖ ఆధ్వ ర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఉమలత నేతృత్వంలో జిపిఓ పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామసభ నిర్వహించారు. తాసిల్దార్ ఉమాలత మాట్లాడుతూ, ‹పౌర హక్కులు మన ప్రభుత్వం ఇచ్చిన అమూల్య బహుమతులు.రేషన్ కార్డు, ఆధార్, పెన్షన్, భూమి రికార్డులు, పంచాయతీ సేవలు వంటి వాటిని పొందడానికి ఎలాంటి అడ్డంకులు ఎదుర్కోవద్దు. రాత పత్రాలు సరిగ్గా రాసుకోవటం, అధికారులను కలవటం, ఆర్టీఐ దాఖలు చేయటం వంటి హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలిని సూచించారు. ఆమె మాటలకు ప్రజలు మనస్ఫూర్తి గా స్పందించా రు.జిపిఓ పంచాయ తీ సెక్రెటరీ మాట్లాడుతూ, మన గ్రామంలో అభివృద్ధి,రోడ్లు, నీటి సమస్యలు పరిష్కరించుకోవడానికి పౌర హక్కుల సాధనం ఆయుధంగా పని చేస్తుందని అన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రతి సమస్య కు పరిష్కారం చేస్తామని తెలిపారు.సర్పంచ్ గ్రామ ప్రజల సమస్యలు విని, ఇలాంటి సదస్సులు రెగ్యు లర్‌గా నిర్వహిస్తాం అని అన్నారు. ప్రజల హక్కులు రక్షించడమే మా లక్ష్యం అని



అన్నారు.గ్రామ ప్రజ ల్లో రైతులు, మహిళలు, యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఒక రైతు మాట్లాడుతూ, ఇప్పటివరకు హక్కుల గురించి తెలియక ఇబ్బంది పడ్డాము. ఇప్పుడు తాసిల్దార్ సూచనలతో సమ స్యలు పరిష్కరిస్తాం అని ఆనందం వ్యక్తం చేశారు. మరో మహిళ మాట్లాడు తూ,పెన్షన్, రేషన్ సమస్య లు ఇకపై ఉండవని ఆశ వ్యక్తం చేసింది. రామారెడ్డి మండలంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెరిగితే, ప్రజలు ఎక్కువ శక్తివంతులవు తారని స్థానికులు అభిప్రాయ పడ్డారు. తాసిల్దార్ ఉమాలత ముగింపులో ప్రజలకు అవగాహనకు సంబంధించి న పత్రాలు పంచి, తదుపరి కార్యక్రమాలకు సూచనలు తీసుకున్నారు. మోషంపూర్ గ్రామం పౌర హక్కుల అవగాహనలో ముందంజలో నిలిచింది.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**చింతపల్లి ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)** చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం,సృజనాత్మకత పెంపొందించుకోవాలని,కొత్త ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.పాఠశాల హెచ్.ఎం మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి చిన్న అంశంలోనూ శాస్త్రం ఉన్నదని, విద్యార్థులు ఆ విషయాలను అవగాహన చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది.గ్రామంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై ప్రదర్శనలను వీక్షించి పిల్లలను అభినందించారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కార్యక్రమం

**పెంచికల్పేట్, ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్ ):** పెంచికల్ పేట్ మండలం కమ్మర్‌గాం క్లస్టర్‌లో ఎన్ఎంఎన్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగిందనీ ఏఓ రామకృష్ణ తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, మట్టి ఆరోగ్య పరిరక్షణ, రసాయనాల వాడకం తగ్గించడం, జీవామృతం, ఘనజీవామృతం, వర్మీ కంపోస్ట్‌తో పాటు సహజ ఎరువుల తయారీ-వాడకం పై వివరాలు చర్చించారు. మట్టి పరీక్షల అవసరం, సమతుల్య ఎరువుల వాడకం, పంటల సుస్థిర సాగు మార్గాలు, ప్రభుత్వ పథకాలపై దృష్టి, ప్రకృతి వ్యవసాయం చేసి మంచి ఫలితాలు సాధించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు. ఆర్గానిక్ పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందిస్తున్నాయని తెలిపారు.ఈ



కార్యక్రమంలో సర్పంచు కొంద్ర సులోచన గౌడ్,ఆర్ఐ రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ కృష్ణ, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరే టరీస్ ప్రతినిధి వెంకటేష్,జీపీఓ అనిల్,సీఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలి

## -తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 28:** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు రేవంత్ రెడ్డి నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,రూ 30 వేల పెన్షన్ సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు ఇచ్చి ఉద్యమకారులను ఆదుకోవాలని పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో



మెరుగు మధు,ముప్కె జయపాల్ రెడ్డి,మంతపురం వినోద్,సుర్వి శ్రీనివాస్ గౌడ్,డి.ఎస్.మాణిక్యమ్మ,బేజాడి కుమార్,కొడిమాల కృష్ణ,గొర్ల లక్ష్మణ్,గోపరాజు గణేష్,అవిశెట్టి పాండు,జేరిపోతుల బాలయ్య,పంజాల శ్రీనివాస్ గౌడ్,లింగంపల్లి రవిందర్,బొమ్మ రవిందర్,ఉప్పల కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సాన్వి ప్రతిభ

## - జాతీయ స్థాయిలో 1393వ ర్యాంక్

**చింతపల్లి పిబ్రవరి 28 (ప్రజాదర్బార్)** ఆలిండియా సైనిక్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష--2026 ఫలితాల్లో చింతపల్లి మండల గోడకొండ్ల చెందిన విద్యార్థిని సాన్వి సాగర్ విశేష ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో 1393వ ర్యాంక్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది.ప్రత్యేకంగా గణితంలో 150కి 150 మార్కులు సాధించడం విశేషం. ప్రస్తుతం శాంతినికేతన్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సాన్వి చిన్న వయస్సులోనే కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని అందుకుంది.ఈ సందర్భంగా శాంతినికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ బోడాసు శ్రీనివాస్,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సాన్విని అభినందించారు.



భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. మండల ప్రజలు సాన్వి ప్రతిభపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు ఆసక్తికర బోధనా పాఠాలు అందించాలి... సామాజిక కార్యకర్త

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్ ):** పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయి, సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి, పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు.విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, ఆసక్తి కలిగించే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి




అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచికరంగా, పోషక విలువలతో ఉండాలని ఆదేశించారు.

# కేజీబీవీని సందర్శించిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 28:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్‌పూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది,స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు.స్టోర్స్ నిల్వలకు సంబంధించిన పలు రిజిస్టర్ లను తనిఖీ చేశారు.విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం,ఇతర ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు,వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు.అపరిశుభ్ర వాతావరణంలో విద్యాలయం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ తరగతి గదిలో వారితో మాట్లాడారు.ఇష్టపడి



చదువుకోవాలని,ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని వారిలో స్ఫూర్తిని పెంపొందింపజేశారు.కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఇందిరా,పోచంపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత అధికారులు ఉన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది


## - తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి28(ప్రజాదర్బార్)** రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మహబూబ్ ఆలంఖాన్ నవాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ, కర్ణాటక అసెంబ్లీ చీఫ్ విప్ సలీం, పరిగి శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య పాల్గొన్నారు.ముందుగా ప్రార్థనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి శనివారం ఉపవాస దీక్షను విరమింపచేసి ఇఫ్తార్ విందు చేశారు.ఈసందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి... కమిషనర్





**తాండూర్ ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్ )** ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ100 శాతం లక్ష్యంగా ఆస్తిపన్ను వసూలు చేయాలని ఆదేశించారు.పాత బకాయలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆస్తి పన్ను వసూలలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది కి చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, రాములు, బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ను సన్మానించిన సర్పంచ్

**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)** భువనగిరి (హుస్నాబాద్) మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్‌గా నూతనంగా గెలుపొందిన తుమ్మేటి పాండు యాదవ్‌ను శనివారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా పాండు యాదవ్‌కు సర్పంచ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల గ్రామశాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# భారత ప్రభుత్వ చట్టభద్ధమైన సంస్థ గా టెక్స్టైల్ కమిటీ



**ప్రజాదర్బార్,కరీంనగర్ అర్బన్:** భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని టెక్స్టైల్స్ కమిటీ ఒక చట్టబద్ధమైన సంస్థగా భారత ప్రభుత్వంలోని నేషనల్ జ్యూట్ బోర్డ్, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ద్వారా దేశవ్యాప్తంగా జూట్ మార్క్ ఇండియా స్కీమ్‌ను అమలు చేసే ఏజెన్సీగా నామినేట్ చేయబడిందని తెలిపారు.జూట్ ఫైబర్ ప్రాముఖ్యతను తెలుపుతూ జనపనార తో విభిన్న ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ జ్యూట్ బోర్డ్ (చీజీదీ) "జూట్ మార్క్ ఇండియా" (జీవీ×) అనే పథకాన్ని ప్రారంభించించారు. జనపనార యొక్క సాంప్రదాయ విభిన్న ఉత్పత్తుల తయారీ, క్రాఫ్ట్ (కళాకారులు), రిటైలింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవచ్చు అన్నారు.రిజిస్టర్ చేయబడిన అన్ని సంస్థలు తమ ఉత్పత్తులపై జీవీ× లేబుల్‌లను ఉపయోగించేందుకు అర్హత కలిగి ఉంటాయని,ఉత్పత్తి భారతదేశం నుండి జూట్ మూలం అని సూచించారు.జూట్ మార్క్ లేబుల్స్ యొక్క భావి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి, టెక్స్టైల్స్ కమిటీ, నేషనల్ జ్యూట్ బోర్డ్‌తో కలిసి జూట్ మార్క్ ఇండియా స్కీమ్‌పై అవగాహన వర్క్‌షాప్‌ను ఇక్కడ నిర్వహిస్తోందని తెలిపారు.శనివారం హోటల్ మైత్రి , శుభమస్తు హాల్, కరీంనగర్ లో 28 ఫిబ్రవరి 2026ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకుజరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా శ్రీనివాస్ , సీఈఓ, జిల్లా పరిషద్ , కరీంనగర్, రవి కుమార్, అడిషనల్ ఐ=ఐూ , వేణుగోపాల్ , ఐూవీ , సుధా రాణి , ఐవీ , మహిళా ప్రాంగణం హాజరయ్యారు. భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ కమిటీ, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఐతీ ఖూ . మురళీధర్,జీఐ , టెక్స్టైల్స్ కమిటీ సంతోష్ షిండే , ూఐ , టెక్స్టైల్స్ కమిటీ స్వాగత ఉపన్యాసం చేసి, జీవీ× స్కీమ్‌పై పవర్‌పాయింట్ ప్రేజెంటేషన్ ఇచ్చారు. కోల్‌కతాలోని నేషనల్ జ్యూట్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ (వీూ ఔ ూ×) బిశ్వనాథ్ భన్సాలీ ప్రసంగించారు. కె. శిరీష, టెక్స్టైల్స్ కమిటీ, హైదరాబాద్ ధన్యవాదాలు తెలిపారు. జ. సతీష్ కుమార్,ూూూ, టెక్స్టైల్స్ కమిటీ ని అభినందించారు.

# వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన భవాని రామలింగేశ్వర ఆలయం



**చింతపల్లి ఫిబ్రవరి 26 (ప్రజాదర్బార్)**చింతపల్లి మండల పరిధిలోని తీదేడు (వెంకటంపేట) గ్రామంలో ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి వార్షిక (ప్రాథమిక) బ్రహ్మోత్సవాలు నేటి నుండి 10వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.మార్చి 1వ తేదీ ఆదివారం ఉదయం గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ప్రత్యేక అభిషేకాలు, ధ్వజారోహణం కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.4వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, సాయంత్రం వేళ భక్తులకు మహా ప్రసాద వితరణ నిర్వహించనున్నారు.మార్చి 5వ తేదీ గురువారం సాయంత్రం స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం మార్చి 9న ప్రత్యేక అభిషేకాలు, సత్సంగాలు, గండదీపాలు, అన్నదానం కార్యక్రమాలు మార్చి 10న రథోత్సవం (తేరు) నిర్వహించనుండగా, అనంతరం రంగుల పండుగ (హోలీ) శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి ఆలయ ఉత్సవ విగ్రహాలతో ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం పెద్ద హారతి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# విద్యుత్ ఘాతానికి ఆవు బలి

**- నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి**

**- నాయకుడు శ్రీనివాస్**



**తాండూరు, ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్ )** విద్యుత్ ఘాతానికి ఆవు బలైన సంఘటన యాలాల్ మండలం బషీర్ మీయా తండా హైదరాబాద్ రోడ్డు మార్గంలో చోటుచేసుకుంది. ఆవు యజమాని బషర్ మీయా తండా చెందిన అబ్దుల్ కరీం తెలిపిన వివరాల ప్రకారం ఆవు మేసుకుంటూ హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మజీద్ పక్కన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లడంతో ఆవు విద్యుత్ షాక్ గురై మృతి చెందిందని యజమాని తెలిపారు. ఆవు మృతితో సుమారు 70 వేల నష్టం వాటిల్లందని పేర్కొన్నారు. బషీర్ మీయా తండా చెందిన నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫారం దగ్గర ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందినట్లు తెలిపారు. ఆవు మృతితో నష్టపోయిన యజమానికి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చింతపల్లి జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులతో మరుగుదొడ్ల పనులు

**- అధికారుల నిర్లక్ష్యమే కారణమా?**



**చింతపల్లి ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)**చింతపల్లి మండల కేంద్రంలోని జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులతోనే పాఠశాల మరుగుదొడ్లకు నీళ్లు కొట్టిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. ప్రధానోపాధ్యాయుల ఆదేశాల మేరకు కొంతమంది విద్యార్థులు బకెట్లతో నీళ్లు మోసి టాయిలెట్లలో గోడలకు పోస్తున్నారు.పాఠశాలలో తగిన సిబ్బంది లేకపోవడం,నీటి సరఫరా సమస్యలు నెలకొనడం వంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు సమయానికి చర్యలు తీసుకోకపోవడమే ఈ పరిస్థితికి దారితీసిందా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చదువులపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించడం పాఠశాల నిర్వహణలో లోపాలను స్పష్టం చేస్తున్నట్లు భావిస్తున్నారు.ఈ ఘటనపై అధికారులు స్పందించాలని వలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పాంగల సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం మృతుని కుటుంబానికి ముడువేల రూపాయలను 3000 గొల్లగూడెం గ్రామ ఉపసర్పంచ్ తుర్కపల్లి మండల్ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బబ్బూరి సాయికుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మైలారం శ్రీనివాస్ పాంగల హేమలత కరుణాకర్ దేశ పాండు బాలకృష్ణ పాంగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా. ఎస్పీ శ్రీ. యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఫిబ్రవరి 28**కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ. యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు

# దరోగపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీవో



**పెంచికల్ పేట్,ఫిబ్రవరి 28(ప్రజాదర్బార్ ):**పెంచికల్‌పేట్ మండలం దరోగపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్ సూచనల మేరకు ఎంపీవో మహేందర్ రెడ్డి దరోగపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీవో మహేందర్ రెడ్డి పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కేంద్రంలో సమయపాలన పాటించాలని అంగన్వాడీ సిబ్బందిని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అవసరమైన విద్య,మధ్యాహ్న భోజనాల పై ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ మధుకర్, నాయకులు బొట్టుపల్లి హరీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టువదలని 'దూప్‌సింగ్



**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 28 (ప్రజాదర్బార్)?** మండలంలోని వేల్పుపల్లి నుంచి గుజ్జవానికుంట, జంగారెడ్డి కుంట తండాల వరకు బీటీ రోడ్డు కల సాకారమైంది. దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యను పరిష్కరించడంలో గుజ్జవానికుంట సర్పంచ్ గూగులోత్ దూప్‌సింగ్ నాయక్ పట్టువదలని విక్రమార్కుడిలా విజయం సాధించారు. గత కొద్దికాలంగా ఎమ్మెల్యే, అధికారుల చుట్టూ తిరుగుతూ ఆయన చేసిన కృషి ఫలించింది.?తొలుత జంగారెడ్డి కుంట వేల్పుపల్లి-అడ్డబాట మధ్య నిలిచిపోయిన 'బ్యాలెన్స్' పనులు సర్పంచ్‌కు సవాల్‌గా మారాయి. వీటిపై గత 15 రోజులుగా అధికారులపై ఒత్తిడి తేవడంతో శనివారం నుంచి ఈ పనులు కూడా పట్టాలెక్కాయి. అలుపెరగని కృషితో రహదారి కష్టాలు తీర్చిన సర్పంచ్‌ను తండావాసులు అభినందిస్తున్నారు.

# గుడిహత్నూర్‌లో లారీ బీభత్సం...

**- ఇనుప రైలింగ్ దాటుకుని వాహనాన్ని ఢీ..**

**- ప్రమాదంలో ఒకరు మృతి...**

**- పలువురికి గాయాలు..**






**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి28:**ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ ప్రాంతంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి పై ఆదిలాబాద్ వైపు వెళ్తున్న బారి లారీ ...రోడ్డుపై బస్ ను స్వల్పంగా ఢీకొట్టి ,రోడ్డుపై ఏర్పాటుచేసిన ఇనుప రైలింగ్ దాటుకుని..సర్వీస్ రోడ్డుపై వెళుతున్న ఎర్టిగా కార్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టిందన్నారు.ఈ ప్రమాదంలో ఎర్టిక లో ప్రయాణిస్తున్న మహిళ నాజెర బేగం,వయస్సు 42 ఏళ్ల మహిళ ఘటనా స్థలంలోనే మృతి చెందగా . మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదు..!

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం శుభసూచకం**



**హుస్నాబాద్ ఫిబ్రవరి 28 ప్రజాదర్బార్** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తించి త్వరలో ఒక సబ్ కమిటీ వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన చేయడం ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించే సబ్ కమిటీ కాలయాపన చేయకుండా రెండు నెలలు రిపోర్ట్స్ ఇవ్వాలని ప్రకటించారు. ఇప్పటికే ఉద్యమకారులు అనేక విధంగా నష్టపోవడం జరిగిందన్నారు.250 గజాల ఇంటి స్థలం జిల్లా హెడ్ కోటర్లో ఇవ్వాలి. పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి.25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి, విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి, పైలట్ ప్రాజెక్టుగా హుస్నాబాద్ లోని ఉద్యమకారులను గుర్తించాలి, ఉద్యమకారులకు బస్సు రైలు సౌకర్యం ఉచితంగా కల్పిస్తూ ఒక హెల్త్ కార్డు ఇవ్వాలి,రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారుల కోసం హైదరాబాదులో ఉద్యమకారుల భవనం కోసం 4 ఎకరాల స్థలం కేటాయించాలి,ఉద్యమంలో ఉన్న ఎఫ్ఐఆర్ మరియు జైలుకు వెళ్లిన ఉద్యమకారులతో పాటు బైండోవర్సు ఉన్న ఉద్యమకారులను కూడా గుర్తించాలి,ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంకుషావలి, పట్టణ అధ్యక్షులు ఐలేని సంజీవరెడ్డి,సైదాపూర్ మండల కన్వీనర్ వస్తాదుల సదానందం,నియోజకవర్గ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్లు సృజనాత్మకతకు వేదిక : బీమిడి జైపాల్ రెడ్డి




**శామీర్ పెట,ఫిబ్రవరి28(ప్రజాదర్బార్):**విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్లు కీలకమని జిల్లా ఆర్టిఎ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. దేవరయాంజాల్ సెంట్ మేరీస్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు.విద్యార్థులు రూపొందించిన నమూనాలు, ప్రాజెక్టులు ఆకట్టుకోగా, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు.అదేవిధంగా తూంకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా సైన్స్ దినోత్సవం నిర్వహించగా, విద్యార్థులు ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు .కార్యక్రమంలో రామాలయం మాజీ ధర్మకర్త నర్సింహారెడ్డి, స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నీరజా మైకేల్, ఇంచార్జ్ హెచ్‌ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయులు నాగశారద, తిరుమలేష్, సత్తిరెడ్డి, మహేష్, వనజ, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday,March,1, 2026

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

**- ఎంపీ జి. నగేష్... - అధికారులు సమన్వయంతో పనిచేయాలన్న జిల్లా కలెక్టర్..**




**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి 28:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై ఎంపీ సుదీర్ఘంగా సమీక్ష జరిపారు.

**గడువులోగా లక్ష్యాల పూర్తి..**

సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, ప్రభుత్వ గ్రాంట్లు, నిధుల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రాబోయే 45 రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, 'ఇన్ టైమ్'లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు.

**రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం..**

వ్యవసాయ రంగంపై సమీక్షిస్తూ, సాగు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలుపై ఆరా తీశారు. ప్రతి రైతుకూ సాయిల్ హెల్త్ కార్డులు అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. పశు వ్యాధి నియంత్రణ, ఉద్యానవన శాఖ ద్వారా అందుతున్న ప్రోత్సాహకాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు.

**విద్య, వైద్యంపై ప్రత్యేక నిఘా..**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీ సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. యువతకు పీఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.


**మౌలిక వసతులు – రవాణా సౌకర్యాలు..**

ఉపాధి హామీ పథకం కింద గరిష్టంగా పనిదినాలు కల్పించాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. పీఎంజీఎస్‌వై కింద చేపట్టిన గ్రామీణ రోడ్డు పనులపై




ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ పరిధిలో మిషన్ అమృత్ కింద తాగునీరు, మురుగునీటి పారుదల పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వీటితో పాటు జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల ఏర్పాటు, డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సంక్షేమ పథకాలు డ గిరిజన అభివృద్ధిమహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను కోరారు. గిరిజన ప్రాంతాల్లో పీఎం జన్మన్, పీఎం అజయ్ ప్రోగ్రామ్‌ల అమలును ప్రత్యేకంగా సమీక్షించారు. పీఎం ఆవాస్ యోజన ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఎంపీ ఆదేశించారు. సివిల్ సప్లై ద్వారా రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ పథకాలలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎంపీ సూచించిన విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అభివృద్ధి లక్ష్యాలను చేరుకుంటామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డి ఆర్ డి ఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం గుట్టపై వైభవంగా నరసింహుడి కల్యాణం



**చెన్నారావుపేట(ప్రజాదర్బార్)ఫిబ్రవరి 28:** మండలంలోని కోనాపురం గుట్టపై స్వయంభువుగా వెలసిన ఉగ్రనరసింహస్వామి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిల కల్యాణ వేడుకలు శుక్రవారం కనులపండువగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో విశేష అభిషేకాలు, హోమాలు నిర్వహించగా, గ్రామ సర్పంచులు మైదం రాకేష్, లావుడ్య తిరుపతి దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. డీజే పాటలు, భక్తుల బోనమెత్తుల నృత్యాల మధ్య వేడుకలు కోలాహలంగా సాగాయి. ప్రధాన అర్చకులు శివకృష్ణచార్యులు, సునీల్ చారి, కౌశిక్ శాస్త్రి వేదమంత్రోచ్చారణల మధ్య వివాహ ఘట్టాన్ని పూర్తి చేయగా, భక్తులు తిలకించేందుకు ప్రత్యేకంగా డిజిటల్ తెరలు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డితో పాటు పరిసర గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# భూ భారతి స్కామ్ పై సిట్ విచారణ చేయాలి

**-మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:** భూ భారతి స్కామ్ పై సిట్ విచారణ చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారంజనగామ జిల్లా భారాస పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ భూభారతి కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేపట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. భూభారతి కుంభకోణంలో కేవలం ఆపరేటర్లపై కేసులను నమోదు చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి భూభారతి అవకతవకలపై సెట్ విచారణ చేపట్టాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భూభారతి పేరుతో కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సాదా బైనామా క్రమబద్ధీకరణలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నాగార్జునసాగర్ శ్రీశైలం తెలంగాణ నీటి వాటా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంతో నీరంతా ఏపీ తరలించకపోతుందని హరీష్ రావు పేర్కొన్నారు. జనగామ జిల్లా మేడ్చల్ జిల్లా యాదాద్రి జిల్లాలో భూభారతి స్కామ్ ను విలేకరులు మాత్రమే బయట పెట్టింది కానీ రెవెన్యూ మంత్రి పొంగులేటి ఎంత స్కామ్ జరిగిందో ఎందుకు బయట పెట్టడం లేదు అని ఆయన మండిపడ్డారు. మూడు జిల్లాల్లోనే ఇంత స్కాం జరిగితే రాష్ట్ర మొత్తం ఎంత జరిగిందో దీని వెనుక ఎవరెవరు ఉన్నారో తెలపాలని అన్నారు. పేలని బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిషేధిత భూముల జాబితా ఒక కోటి ఎకరాలకు చేరిందని ఇది



ఆన్లైన్లో పెట్టడం లేదు అన్నారు. రాష్ట్రంలో విలువైన నిషేధిత భూముల జాబితాలో పెట్టి అనేక స్కాములు చేస్తున్నారన్నారు. 35 మండలాల్లో ఈ భూభారతి స్కాం జరిగిందని, భారాస నాయకులపై సిట్లు, సిఐడి లు వేస్తారు కానీ భూభారతిలో వేయడం లేదు అని 35 మందిపై కేసు పెట్టి కేసును నీరు గార్చారు అన్నారు. భూభారతి పోర్టల్ రేట్ చేసే అవకాశం ఒక ఆర్డిఓ కు ఎమ్మార్వో కు మాత్రమే ఉంది కానీ ఈ ఆపరేటర్ ఎలా చేస్తాడు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండి పడితే ముఖ్యమంత్రి ఎందుకు రివ్యూ చేయలేదు అని పొంగులేటి అంటే ముఖ్యమంత్రికి భయమా అన్నారు. అందాల పోటీలు, ఫ్యూచర్ సిటీలో వేల కోట్లు ఉంటాయి కానీ రైతుబంధు ఇవ్వకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. 8,92,000 మంది సాధబైనమకు అప్లై చేస్తే ఒక్కరికి కూడా చేయలేదు అని, ఎల్ ఆర్ ఎస్ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు అని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్సీ ఎస్టీలకు ఒక లక్ష ఎకరాల భూములు లాక్కున్నారన్నారు. పేలని బాంబుల మంత్రి ఎన్ ఐ సి సాఫ్ట్వేర్ అవకతవకలు ఎలా జరిగాయి అని, ఎందుకు అవినీతి జరుగుతుందన్నారు. పాసుబుక్కులకు 300 వసూలు చేస్తూ ఒక్కరికి పాస్ పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. భూభారతి ఎందుకు ఫెయిల్ అయిందని 48 మందిపై కేసులు పెట్టి 15 మందిని ఎందుకు అరెస్టు చేశారన్నారు. ప్రతిపక్షాలపై పగబట్టుడు, పేదల ఇల్లు కులా కొట్టుడు తప్ప ప్రభుత్వానికి మంచి చేసుడు మాత్రం తెలియదని ఆయన అన్నారు. మన నీళ్లను మనకు ఇవ్వడంలో నీళ్ల శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ కు నీళ్లు తరలించడం ఆపకపోతే హైదరాబాదుకు నీటి సమస్య వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,క్యామా మల్లేశం,ఎర్రోళ్ల శ్రీనివాస్, గద్దల నర్సింగరావ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బూష పర్వతాలు,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి,రైతు సమితి అధ్యక్షులు ఇర్రి రమణ రెడ్డి,జనగామ కౌన్సిలర్లు,చేర్యాల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన రెండవ సంవత్సరం ఆంగ్ల భాష పరీక్ష




**మల్దకల్ ఫిబ్రవరి 28 ( ప్రజా దర్బార్ ):** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో జరుగుతున్న ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగానేడు రెండవ సంవత్స రం ఆంగ్ల భాషా పరీక్ష ప్రశాంతంగా జరిగి నట్లు సిఎస్ నరసింహులు, డిపార్ట్మెంట ల్ అధికారి శేఖర్ తెలి పారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ సంవ త్సరం ఆంగ్ల భాషా పరీక్షకు గాను మొత్తం 64 మం ది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 64 మంది హాజరైనట్లు తెలిపారు. . ఈ రోజు పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ బాలకృష్ణ,బాలస్వామి పర్యవేక్షిం చినట్లు తెలిపారు.

# వనంపల్లి జంగమ్మకు ఘనంగా నివాళు లర్పించిన సిపిఐ రాష్ట్ర నాయకులు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా దర్బార్)** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం బలన్ పల్లి, గ్రామంలోనీ తన స్వగృహం నందు తెలంగాణ రాష్ట్రం మున్సిపల్ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి గారితల్లివనంపల్లిజంగమ్మకుఘననివాళులు అర్పించిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు ఓరుగంటి యాదయ్య, రంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బుద్ధుల జంగయ్య, ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ తాడూరు మండల సహాయ కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు కేసు మల్ల శివకృష్ణ, హైదరాబాద్ జిల్లా సిపిఐ సమితి సభ్యులు చెట్టుకింద శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**- సంత్ సేవా లాల్ ఆశయాలు మార్గదర్శకం...**

**- ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్**

**ప్రజాదర్బార్ ప్రతినిధి/** జనగామ: సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక శ్రద్ధలతో ఘనంగా జరుపుకోబడ్డాయి. ఈ కార్యక్రమం జనగామ పట్టణంలో ప్రత్యేకంగా జరిగింది. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ వ్యవహరించగా,సభకు అజ్మీరా స్వామి నాయక్ అధ్యక్షత వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అలాగే ఆర్డీవో గోపీరామ్ పాల్గొని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అతిథులు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం ఎలాంటి చదువు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి లేని సమయంలో సంత్ సేవా లాల్ సంచార జాతులుగా జీవించిన బంజారాలు స్థిర నివాసం ఏర్పరచుకొని, శాఖాహారం అలవాటు చేసుకుని,మద్యపానంను దూరంగా ఉంచి, వ్యవసాయాన్ని ఆధారంగా జీవించాల్సిన అవసరం ఉందని,జాతి ఐక్యతే అభివృద్ధికి మూలమని ఆయన బోధించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుగా నిలిచిన బంజారా సమాజం, నేటి పరిస్థితుల్లో తమ జాతి ప్రయోజనాల కోసం మరింత ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజలు తమ భాష, సంప్రదాయ వేషధారణను పరిరక్షించుకోవాలని సూచించారు. జాతి ఐక్యంతో ఎలాంటి లక్ష్యాలు ఐన సాధ్యమని అన్నారు. జనగామలో బంజారా భవన్ నిర్మాణం, ఠాణు నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు. యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ,సామాజిక ఐక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షులు స్వామి నాయక్, ప్రభుత్వాలు బంజారాలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా,వారి సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. నెహ్రూ పార్క్ నుండి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు సంప్రదాయ నృత్యాలు, వస్త్రధారణతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో బోగ్ బండారం కార్యక్రమం జరిగింది. అనంతరంనూతన మున్సిపల్ చైర్మెన్ కడమంచి



బాలమణి శ్రీనివాస్ దంపతులను సన్మానం చేశారు. పట్టణంలో బంజారాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. బంజారా ప్రజాప్రతినిధులకు సన్మానం.....మూడుని యోజకవర్గాల పరిధిలోని దాదాపు 100 మంది బంజారా సర్పంచ్‌లను డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్,ఎమ్మార్వో,గాంధీ నాయక్,మూడ్ లక్ష్మణ్ నాయక్,మూడావత్ సంపత్ నాయక్, బిక్షపతి నాయక్, సుమన్ నాయక్,వాంకుడోతు అనిత,కొర్ర రాజేంద్ర నాయక్, భూక్య జూమ్లాల్ నాయక్, భూక్య జయరాం నాయక్, కోటి ,ధారావత్ రాజు నాయక్, బానోత్ వెంకటేష్,కమిటీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,సామాజిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్‌లు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి28(ప్రజాదర్బార్):** విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారాని తారుపల్లి సర్పంచ్ గాజనవేన స్వరూప విద్యార్థులకు సూచించారు. శనివారం తారుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధరకాల ప్రయోగా లకు సంబంధించిన నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. చంద్రయాన్,జెసిబి,నీటిని వడకట్టడం,భుకంప లేఖినినమూనా,రోబోట్ వంటి తదితర పరికరాలను పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గాజానవేన స్వరూప పాల్గొని విద్యార్థులు తయారు చేసినటువంటి పరికరాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రఘురాములు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాం సుందర్ రెడ్డి,శ్రీనివాస్,రమదేవి సత్యప్రకాశరావు ,ఆగయ్య ,ఎల్ల్యయ్య, రాజమౌళి,ప్రాథమింక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్,రాజేందర్ పాల్గొన్నారు .

# ఆరె కులస్తుల ఐక్యతే రక్ష...

**- రాజకీయ ప్రాతినిధ్యంతోనే హక్కుల సాధన**

**- ఓబీసీ జాబితాలో చేర్పునకు సమిష్టి కృషి**



**దుగ్గొండి(ప్రజాదర్బార్)ఫిబ్రవరి 28:** మండలంలోని గిర్నిబావిలో నిర్వహించిన ఆరె కులస్తుల విస్తృత స్థాయి సమావేశంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు ఇంగ్లీ శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కోసం కులస్తులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య, ఆర్థిక రంగాలతో పాటు రాజకీయంగా ఆరె కులస్తులు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల సమాజం హక్కులను కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో కులస్తులు ప్రజాప్రతినిధులుగా గెలుపొందారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తితో అధిక సంఖ్యలో పోటీ చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆరె కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చడం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జండా రాజేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు, కౌడగాని నరసింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెకారి రంగారావు, డోలే చిన్ని, పకిడే బాబురావు, ఎడ్డే రఘుపతి రావు, సుకినే నాగరాజు, ప్రభు, ద్యాగల సుజాత సుధాకర్ తోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతాంజలి హై స్కూల్ లో ఘనంగావైజ్ఞానిక మేళ

**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 28 ( ప్రజా దర్బార్)మద్దూరు:** జాతీయ సైన్స్ డే సందర్భంగా గీతాంజలి హై స్కూల్, మద్దూరు నందు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు



మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, అంతరిక్ష విజ్ఞానం మరియు ఆధునిక సాంకేతికతలకు సంబంధించిన వివిధ శాస్త్రీయ నమూనాలు మరియు ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు పరిశోధనా ఆసక్తిని పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, జీవితంలో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవర్చుకో వాలని సూచించారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com